## భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అపూర్వం

ఆయన మీడియాతో మాట్లాడారు. 2028 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే ఇండియాతో ద్వైపాక్షిక వాణిజ్యం వృద్ధికి లాంచ్ ప్యాడ్ వంటిదని అభివర్ణించారు. తద్వారా వారితో వ్యాపారం వేగంగా, సానుకూలంగా ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు ఏ దేశంతోనూ ఇంత ఉత్తమంగా వాణిజ్య ఒప్పందం చేసుకోలేదని చెప్పారు. తమకు అందుబాటులో ఉన్న అవకాశాలు సాటిలేనవని, వాటిని కొనసాగించాలన్నారు. ట్రేడ్ అగ్రిమెంట్స్‌ను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామన్నారు. భారత్‌లో వృద్ధి అంటే బ్రిటన్ ప్రజలకు మరిన్ని ఎంపికలు, అవకాశాలు, ఉద్యోగాలు అని తెలిపారు.బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ గురువారం భారత పీఎం మోడీతో భేటీ కానున్నారు. ముంబైలో జరిగే ఈ సమావేశంలో ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడం సహా పలు అంశాలపై డిస్కస్ చేయనున్నారు. అంతకుముందు ఆయన యష్ రాజ్ స్టూడియోలను సందర్శిస్తారు. అనేక మంది పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు. కాగా, యూకే ప్రధానిగా స్టార్మర్ బాధ్యతలు చేపట్టాక ఇండియాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

## 'శాంతి' గురించి నాకు తెలియదు.. నేనైతే ఏడు యుద్ధాలు ఆపా

వివిధ విభాగాలకు విజేతలను ప్రకటిస్తోంది. ఇప్పటికే వైద్య, భౌతిక, రసాయన శాస్త్రాల్లో నోబెల్ గ్రహీతల పేర్లను ప్రకటించిన విషయం తెలిసిందే. రేపు నోబెల్ శాంతి పురస్కారాన్ని ప్రకటించనున్నారు. ఈ నేపథ్యంలో నోబెల్ బహుమతి గెలుచుకోవడంపై ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.నోబెల్ బహుమతి గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు ట్రంప్ సమాధానమిస్తూ.. 'నోబెల్ శాంతి బహుమతి వస్తుందో రాదో నాకు తెలియదు. మేమైతే ఏడు యుద్ధాలను ఆపాము. ఎనిమిదో యుద్ధం పరిష్కారానికి చాలా దగ్గరగా ఉన్నాము. రష్యా సమస్యను చివరికి పరిష్కరించుకుంటామని నేను అనుకుంటున్నా. చరిత్రలో ఎవరూ ఇన్ని యుద్ధాలను ఆపలేదు. నోబెల్ శాంతి బహుమతి కోసం ఇప్పటికే పలు దేశాలు నన్ను నామినేట్ చేశాయి. కానీ, నోబెల్ కమిటీ మాత్రం.. నాకు శాంతి బహుమతి రాకుండగా ఒక కారణాన్ని కనుగొంటోంది' అంటూ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ట్రంప్ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.భారత్-పాక్ సహా ఏడు యుద్ధాల్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పుకుంటున్న విషయం తెలిసిందే. ఐక్యరాజ్యసమితి 80వ సాధారణ అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ట్రంప్, ప్రపంచ దేశాల నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఐక్యరాజ్యసమితి చేయాల్సిన పని.. తాను చేయాల్సి రావటం బాధాకరమంటూ ఐరాసపై విమర్శలు గుప్పించారు. ఏయే దేశాల మధ్య యుద్ధాల్ని ఆపింది.. ట్రంప్ వాటి జాబితా చదివి వినిపించారు. 'కేవలం ఏడు నెలల్లో.. ఇతరులు అసాధ్యమని భావించే విధంగా ఏడు యుద్ధాల్ని ఆపాను. ఒకటి 31 ఏండ్లుగా, మరోటి 36 ఏండ్లుగా కొనసాగుతున్న సంక్షోభాలు' అని అన్నారు.

## భయపడాల్సిన పనేం లేదు.. ధైర్యంగా ఉండండి'

42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో భయపడాల్సిన పనేం లేదు.. అందరూ ధైర్యంగా ఉండాలని చెప్పారు. కొంతమంది కావాలనే బీసీలను కన్ఫ్యూజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.తెలంగాణలో బీసీల జనాభా 60 శాతం ఉందని చెప్పారు. హైకోర్టులోనూ రాష్ట్ర ప్రభుత్వం తరపున 42 శాతం రిజర్వేషన్లపై బలమైన వాదనలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ప్రజాస్వామ్యంలో మేమెంతో.. మాకంత..జనాభా ప్రకారం వాటా దక్కాల్సిందే అని స్పష్టం చేశారు. దీనిపై అవసరమైన సుప్రీంకోర్టులోనూ న్యాయం పోరాటం చేస్తామని ప్రకటించారు. మరోవైపు.. బీసీ జనగణన చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుందని..అసెంబ్లీ కూడా బీసీ జనగణన చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసిందని.. సర్వేలో 57.6 శాతం బీసీ జనాభా ఉందని తేలిందని.. రాష్ట్రపతి బిల్లుకు ఆమోదం తెలపలేదు కాబట్టి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బిల్లు ఆమోదం పొందినట్టే.. ప్రత్యేకంగా నోటిఫై చేయాల్సిన అవసరం లేదని హైకోర్టులో అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

## బహిరంగ సభలు పెట్టావో జాగ్రత్త.. నటుడు విజయ్ ఇంటికి బాంబు బెదిరింపు

ప్రముఖ తమిళ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ అధినేత విజయ్ ఇంటికి బాంబు బెదిరింపు రావడం చెన్నైలో తీవ్ర కలకలం సృష్టించింది. భవిష్యత్తులో బహిరంగ సభలు నిర్వహిస్తే ఆయన ఇంటికి బాంబు పెడతామని ఓ ఆగంతుకుడు పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి హెచ్చరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు నీలాంగరైలోని విజయ్ నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.పోలీసుల కథనం ప్రకారం కన్యాకుమారి నుంచి ఓ వ్యక్తి అత్యవసర నంబర్ 100కు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. ఇటీవలే కరూర్‌లో విజయ్ నిర్వహించిన సభలో తొక్కిసలాట జరిగి 41 మంది మరణించిన విషాద ఘటన నేపథ్యంలో ఈ బెదిరింపు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం పోలీసులు ఫోన్ కాల్ ఆధారంగా నిందితుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## రూ.500 కోట్ల కాలేజీకి జగన్ ప్రభుత్వం ఇచ్చింది రూ.11.7 కోట్లే

నర్సీపట్నం పర్యటనకు సిద్ధమవుతున్న వైసీపీ అధినేత జగన్‌పై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రూ.500 కోట్ల అంచనా వ్యయం ఉన్న మెడికల్ కాలేజీ నిర్మాణానికి గత ప్రభుత్వం కేవలం రూ.11.7 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని, అలాంటిది ఏ ముఖం పెట్టుకుని ఇప్పుడు అక్కడికి వెళ్తున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు.టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పట్టాభి మాట్లాడారు. నర్సీపట్నం మెడికల్ కాలేజీ నిర్మాణానికి రూ.500 కోట్లు అంచనా వేయగా, జగన్ హయాంలో కేవలం నామమాత్రపు నిధులు మాత్రమే విడుదల చేశారని ఆయన ఆరోపించారు. ఇంత తక్కువ నిధులు కేటాయించి, అభివృద్ధిని గాలికొదిలేసిన జగన్‌కు ఇప్పుడు ఆ ప్రాంతానికి వెళ్లే నైతిక హక్కు లేదని ఆయన అన్నారు.

## 'టీడీపీ కండువాలు వేసుకో.. సీఐని సస్పెండ్ చేయాల్సిందే'

అనంతపురంలోని పోలీసు స్టేషన్‌ను టీడీపీ కార్యాలయంగా మార్చిన కూడేరు సీఐ రాజును సస్పెండ్ చేయాలని వైఎస్సార్‌సీపీ నేత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. టీడీపీ కండువాలు వేసుకుంటేనే ఫిర్యాదు తీసుకుంటానని చెప్పటం హేయమైన చర్య అని మండిపడ్డారు.వైఎస్సార్‌సీపీ నేత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలపై సీఐ రాజు వేధింపులకు పాల్పడుతున్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ తొత్తుగా కూడేరు సీఐ రాజు వ్యవహరిస్తున్నారు. టీడీపీ కండువాలు వేసుకుంటేనే ఫిర్యాదు తీసుకుంటానని చెప్పటం హేయమైన చర్య. కూడేరు సీఐ రాజు ఖాకీ చొక్కా తీసేసి పచ్చ చొక్కా వేసుకుంటే మంచిది. మంత్రి పయ్యావుల కేశవ్ వర్గీయులు పేకాట క్లబ్బులు నిర్వహిస్తున్నారు.

## నేను అలా అనలేదు.. ప్రధాని మోదీ నా మాటలను వక్రీకరించారు

2008 నాటి ముంబై ఉగ్రదాడుల (26/11) అనంతరం నాటి యూపీఏ ప్రభుత్వం స్పందించిన తీరుపై ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపాయి. ప్రధాని ఆరోపణలను కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ హోంమంత్రి పి. చిదంబరం తీవ్రంగా ఖండించారు. ప్రధాని మోదీ తన వ్యాఖ్యలను పూర్తిగా వక్రీకరించారని, ఆయన చెప్పిన మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు. ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, 26/11 దాడుల తర్వాత ప్రతీకారం తీర్చుకోవడానికి భారత సైన్యం సిద్ధంగా ఉన్నప్పటికీ, ఓ విదేశీ శక్తి ఒత్తిడి కారణంగా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందని ఆరోపించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్‌కు చెందిన ఓ సీనియర్ నేతే ఇటీవలి ఇంటర్వ్యూలో వెల్లడించారని, పేరు చెప్పకుండా చిదంబరాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.ప్రధాని ఆరోపణలపై గురువారం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా చిదంబరం స్పందించారు. "ప్రధాని మోదీ చెప్పిన మాటలు పూర్తిగా తప్పు. ఆయన ఆ మాటలను ఊహించుకుని, వాటిని నాకు ఆపాదించడం నిరాశ కలిగించింది" అని పేర్కొన్నారు. ప్రధాని ప్రస్తావించినట్టుగా సైన్యాన్ని ఆపాలని ఏ విదేశీ శక్తి ఒత్తిడి చేయలేదని ఆయన స్పష్టం చేశారు.

## 'నకిలీ మద్యం కేసును సీబీఐతో విచారణ జరిపించాలి'

టీడీపీ పెద్దల నకిలీ మద్యం సిండికేట్ అమాయకుల ప్రాణాలను హరిస్తూ రాష్ట్రాన్ని దోపిడీ చేస్తోంది. ప్రాంతాల వారీగా నకిలీ మద్యం ప్లాంట్లు ఏర్పాటు చేసుకుంది. ఈ నకిలీ మద్యం దందాపై సీబీఐతో విచారణ చేపట్టాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి డిమాండ్ చేశారు.2024 ఎన్నికల ముందు తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి భాగస్వామ్యంతో అక్రమ మద్యం వ్యాపారం సాగించారు. కూటమి అధికారంలోకి రావడంతో అధికారమే అండగా రెచ్చిపోయారు. తంబళ్లపల్లె,ఇబ్రహీంపట్నం స్థావరాలుగా నకిలీ మద్యం తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసుకుని పలు ప్రాంతాలకు తరలించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కనుసన్నల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న నకిలీ మద్యం దందాపై ఎంపీ మిథున్‌రెడ్డి బుధవారం మీడియాతో మాట్లాడారు.టీడీపీ నేతలే నకిలీ మద్యం కేసులో దొరికారు. రాష్ట్రంలో డంపులు డంపులుగా నకిలీ మద్యం సీజ్ అవుతోంది. టీడీపీ నేతలు నకిలీ మద్యాన్ని అనేక చోట్ల తయారు చేస్తున్నారు.. నా నియోజకవర్గ పరిధి లో ఉన్న తంబాళపల్లిలో చిన్న పరిశ్రమనే స్టార్ట్ చేశారు. తంబళ్ళపల్లెలో టీడీపీ తరుపున పోటీ చేసిన వ్యక్తే పట్టుబడ్డాడు. జయచంద్ర రెడ్డి అనే వ్యక్తి టీడీపీ మనిషి. ఇంత నిస్సిగ్గుగా మీ నాయకులే పట్టుబడితే.. మా మీద ఆరోపణలు చేస్తున్నారు.

# అమెరికా నిర్ణయాలు సానుకూల దృక్పథంలో ఉండాలి

ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమెరికా ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఇటీవల అమెరికా పెంచిన రాయితీలు, వీసాలపై కఠిన నిబంధనలన్నీ ఆందోళన కలిగించాయన్నారు. రెండు దేశాల మధ్య ఆర్థిక వృద్ధికి దోహదపడే విధానాలు అనుసరిస్తే ప్రపంచానికి ఆదర్శవంతంగా ఉంటుందనే అభిప్రాయాన్ని సీఎం వ్యక్తం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ హైకోర్టు పరిధిలో ఉండగానే స్థానిక సంస్థల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలైంది.ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, మంత్రులు, జిల్లాల ఇంచార్జ్ మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి సంచలన ఆదేశాలు జారీ చేశారు. ఇవాళ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ జూమ్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలపై అందరూ దృష్టి పెట్టాలన్నారు. ఇంచార్జ్ మంత్రులు ఎట్టి పరిస్థితుల్లో నియోజకవర్గాల్లో ఉండాలని అన్నారు. ఎవరూ హైదరాబాద్ లో ఉండొద్దని.. క్షేత్రస్థాయిలో పని చేయాల్సిందేనని రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.అదేవిధంగా స్థానిక సమస్యలపై దృష్టి పెట్టి అన్ని ప్రాంతాల ఎమ్మెల్యేలతో ఇంచార్జ్ మంత్రులు మాట్లాడాలని రేవంత్ రెడ్డి సూచించారు. నామినేషన్ల విషయంలో ఎవరికైనా సందేహాలు ఉంటే లీగల్ సెల్‌ను కలవాలన్నారు. రిజర్వేషన్లపై కోర్టు వాదనలపై దృష్టి పెట్టాలని తెలిపారు. కోర్టు ఆదేశాలు వచ్చిన వెంటనే కార్యాచరణ ప్రారంభించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అభ్యర్థులను ఖరారు చేసి బీ ఫారం ఇవ్వాలని, నో డ్యూ పత్రాలు ఇప్పించాలని ఆదేశించారు. ఇంచార్జ్ మంత్రులు.. పార్టీ ముఖ్య నేతలతో చర్చించి అభ్యర్థులను ఖరారు చేయాలన్నారు. తొలి విడత కోసం నేటి రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని తెలిపారు. ఎంపీపీ , జెడ్పీ చైర్మన్ పదవుల ఎంపికపై.. పీసీసీ చర్చించి తుది నిర్ణయం తీసకుంటుందని, అప్పటి వరకు ఎవరూ రాజకీయ ప్రకటనలు చేయొద్దని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలకు తెలిపారు.తెలంగాణకు వచ్చిన అమెరికా హడ్సన్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన 16 మంది ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇండియా ఫౌండేషన్ సారథ్యంలో ప్రతినిధి బృందం భారత్‌లోని పలు రాష్ట్రాల్లో పర్యటిస్తోందని తెలిపారు. అమెరికా తీసుకుంటున్న నిర్ణయాలు, అనుసరించే విధానాలన్నీ సానుకూల దృక్పథంతో ఉండాలని ఆయన సూచించారు. అమెరికా, భారత్ మధ్య సంబంధాలను మరింత పెంపొందించేలా ఉండాలని సీఎం ఆకాంక్షించారు.ఇటీవల అమెరికా పెంచిన రాయితీలు, వీసాలపై కఠిన నిబంధనలన్నీ ఆందోళన కలిగించాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు దేశాల మధ్య ఆర్థిక వృద్ధికి దోహదపడే విధానాలు అనుసరిస్తే ప్రపంచానికి ఆదర్శవంతంగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేతలతో పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, నామినేషన్ ప్రక్రియపై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేసిన పీసీసీ ఛీఫ్. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని నేతలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందన్నారు. వివిధ జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు ముఖ్య నాయకులతో సమావేశమై రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ఫైనల్ చేయాలని సూచించారు.

# గత ప్రభుత్వంలో పూర్తైంది ఆ ప్యాలెస్ మాత్రమే

వైసీపీ నేతల దాడికి గురై, ఇటీవల గుండెపోటుతో మరణించిన పల్నాడు జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్త నంబూరి శేషగిరిరావు కుటుంబానికి ఆయన పూర్తి భరోసా ఇచ్చారు. ఆ కుటుంబ బాధ్యతను తాను వ్యక్తిగతంగా తీసుకుంటున్నట్లు ప్రకటించారు.గురువారం ఉండవల్లిలోని తన నివాసంలో శేషగిరిరావు భార్య కృష్ణవేణి, వారి కుమారుడు, కుమార్తెతో లోకేశ్ మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. తామంతా అండగా ఉంటామని, అధైర్యపడవద్దని సూచించారు.2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో మాచర్ల నియోజకవర్గంలోని పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో అప్పటి వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేయడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో పోలింగ్ ఏజెంట్‌గా ఉన్న శేషగిరిరావు ఆయనను వీరోచితంగా అడ్డుకున్నారు. ఈ క్రమంలో వైసీపీ కార్యకర్తల దాడిలో ఆయన గాయపడ్డారు. కాగా, రెండు నెలల క్రితం ఆయన గుండెపోటుతో కన్నుమూశారు.మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన శేషగిరిరావు పోరాటం మా అందరికీ స్ఫూర్తిదాయకం. కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటాం. శేషగిరిరావు కుటుంబానికి ధైర్యం చెప్పడమే కాదు, వారి బాధ్యతను నేను వ్యక్తిగతంగా తీసుకుంటున్నాను" అని ఆయన స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతిన్నదని ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక 'బ్రాండ్ ఆంధ్రప్రదేశ్'ను పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే భారీగా పెట్టుబడులను ఆకర్షించామని ఆయన తెలిపారు. ప్రముఖ జాతీయ ఆంగ్ల పత్రిక 'బిజినెస్ స్టాండర్డ్' కోసం రాసిన ప్రత్యేక వ్యాసంలో లోకేశ్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.2019 నుంచి 2024 మధ్య కాలంలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణానికి సింగపూర్ భాగస్వామ్యాన్ని రద్దు చేయడం, అంతర్జాతీయ సంస్థలతో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను వెనక్కి తీసుకోవడం వంటి చర్యలతో పెట్టుబడిదారుల విశ్వాసం దెబ్బతిన్నదని ఆయన ఆరోపించారు. తమ హయాంలో 72 శాతం పూర్తయిన పోలవరం ప్రాజెక్టు పనులు, గత ఐదేళ్లలో కేవలం 3 శాతమే ముందుకు సాగాయని విమర్శించారు. ఆ కాలంలో విజయవంతంగా పూర్తయిన ఏకైక ప్రాజెక్టు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కోసం కట్టిన రూ.550 కోట్ల ప్యాలెస్ మాత్రమేనని లోకేశ్ ఎద్దేవా చేశారు.2024లో చారిత్రక తీర్పుతో తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడం, ప్రతిష్టను పునర్నిర్మించడంపై దృష్టి సారించామని తెలిపారు. గడిచిన 17 నెలల్లోనే రూ.10.7 ట్రిలియన్ల విలువైన పెట్టుబడులను ఖరారు చేశామని, అనేక ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎల్జీ, ఆర్సెలర్ మిట్టల్ వంటి ప్రఖ్యాత సంస్థలు ముందుకు వస్తున్నాయని, ఇది తిరిగి వస్తున్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు.రాబోయే రోజుల్లో పెట్టుబడులను మరింత ఆకర్షించేందుకు, నవంబర్ 14, 15 తేదీల్లో వైజాగ్‌లో 'సీఐఐ భాగస్వామ్య సదస్సు' నిర్వహించనున్నట్లు లోకేశ్ ప్రకటించారు. మరో రూ.10 ట్రిలియన్ల పెట్టుబడులను సాధించడమే లక్ష్యంగా ఈ సదస్సు ఉంటుందని తెలిపారు. తమ ప్రభుత్వం ఒక స్టార్టప్ కంపెనీలా వేగంగా, క్రమశిక్షణతో పనిచేస్తుందని, పెట్టుబడిదారులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి తాను వ్యక్తిగతంగా వాట్సాప్‌లో అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ దేశ ప్రగతికి దోహదపడుతుందని, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నుంచి తమకు పూర్తి సహకారం అందుతోందని లోకేశ్ తన వ్యాసంలో పేర్కొన్నారు.ఉపాధ్యాయులు పిల్లలకు బాగా చదువు చెబితే అదే తనకు పెద్ద బహుమతి అని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. అంతర్ జిల్లాల బదిలీలపై ఉపాధ్యాయులు, భాషా పండితులతో ఆయన నిన్న సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ప్రతి ఉపాధ్యాయుడు రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.రాష్ట్ర విద్యా వ్యవస్థను దేశంలోనే అగ్రస్థానంలో నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# అధికారంలో ఉన్నా, లేకున్నా స్టీల్ ప్లాంట్ కోసం పోరాడతాం

మోహన్ రెడ్డి అన్నారు.విశాఖ జిల్లా నర్సీపట్నం పర్యటనకు ముందు స్టీల్ ప్లాంట్ కార్మికులను ఆయన కలిశారు. స్టీల్ ప్లాంట్ వద్ద ధర్నా చేస్తున్న కార్మికులతో ఆయన మాట్లాడారు. ప్లాంట్ కార్మికుల ఉద్యమానికి మద్దతు పలికారు. ప్రైవేటీకరణ చేయొద్దని తమ పార్టీ నుంచి కూడా డిమాండ్ చేస్తామని జగన్ భరోసా ఇచ్చారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ చేయడానికి వీల్లేదని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ప్లాంట్‌లో పని చేస్తున్న కార్మికులకు కనీస భద్రత ప్రమాణాలు పాటించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని జగన్‌కు విజ్ఞప్తి చేశాయివిశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ విషయంలో తమ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండబోదని, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా కార్మికుల పక్షానే నిలబడతామని వైసీపీ అధినేత జగన్ స్పష్టం చేశారు. కర్మాగారం ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకోవడమే తమ ఏకైక లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. గురువారం నర్సీపట్నం, విశాఖపట్నం పర్యటనలో భాగంగా తనను కలిసిన ఉక్కు పరిశ్రమ ఉద్యోగులకు జగన్ ఈ మేరకు హామీ ఇచ్చారు.పర్యటన సందర్భంగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు జగన్‌ను కలిసి, తమ ఆందోళనలను వివరిస్తూ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఎన్నికలకు ముందు ఉక్కు కర్మాగారాన్ని కాపాడతామని వాగ్దానం చేసిన తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి, అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పూర్తిగా విస్మరించిందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని కార్మికులు ఆయన వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు వైసీపీ వర్గాలు వెల్లడించాయి. కర్మాగారం మనుగడ కోసం తాము చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని వారు జగన్‌ను అభ్యర్థించారు.కార్మికుల విజ్ఞప్తిపై జగన్ సానుకూలంగా స్పందించారు. "అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలనే మా వైఖరిలో మార్పు లేదు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకోవడమే మనందరి ఉమ్మడి లక్ష్యం. మీ పోరాటంలో వైసీపీ ఎల్లప్పుడూ మీకు అండగా నిలుస్తుంది" అని ఆయన కార్మికులకు భరోసా ఇచ్చారు. ఈ పోరాటంలో తాను వ్యక్తిగతంగా కూడా అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కార్మికులు ప్రభుత్వం ముందు మూడు కీలక డిమాండ్లను ఉంచారు. కేంద్ర ప్రభుత్వంపై రాజకీయంగా ఒత్తిడి తీసుకొచ్చి, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకునేలా చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేకంగా క్యాప్టివ్ గనులను కేటాయించాలని, తద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని కోరారు. కర్మాగారాన్ని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో విలీనం చేసి ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు. గతంలో ఉద్యోగాల నుంచి తొలగించిన కార్మికులందరినీ బేషరతుగా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కూడా వారు తమ డిమాండ్లలో పేర్కొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు తమ ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని కార్మిక సంఘాల నాయకులు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.విషయం తెలిసిందే. మోదీ పిలుపు మేరకు కేంద్రమంత్రులు స్వదేశీ టెక్నాలజీని ప్రోత్సహిస్తున్నారు.డిజిటల్ ఇండియాలో భాగంగా.. జోహో ప్లాట్ ఫామ్ వైపు మొగ్గుచూపుతున్నారు.

# జగన్ అనుమతులు అడగడం హాస్యాస్పదంగా ఉంది

ధ్వజమెత్తారు. జగన్‌కు వికృత మనస్తత్వం ఉందని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందడం ఆయనకు ఏమాత్రం ఇష్టం లేదని సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునేందుకు జగన్ అనేక కుట్రలు పన్నుతున్నారని, కోర్టుల్లో పదేపదే పిటిషన్లు వేస్తూ పనులకు ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. నర్సీపట్నం పర్యటన వెనుక జగన్‌కు ఎలాంటి చిత్తశుద్ధి లేదని, కేవలం ఆర్భాటం, బలప్రదర్శన కోసమే ఆయన పర్యటనలు చేస్తున్నారని దుయ్యబట్టారు. 5 కిలోమీటర్ల దూరానికి హెలికాప్టర్‌లో ప్రయాణించే జగన్, 60 కిలోమీటర్లు రోడ్డు మార్గంలో వెళ్లేందుకు అనుమతులు అడగటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉత్తరాంధ్రలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటును అడ్డుకున్నారని, విశాఖలో ఆయన రాజకీయ కార్యకలాపాలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. ఆ ప్రాంతాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తే వాస్తవాలు తెలుస్తాయని మంత్రి సత్యకుమార్ హితవు పలికారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, జగన్ కేవలం అబద్ధాలు, అసత్యాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని మంత్రి సత్యకుమార్ తీవ్రంగా ఖండించారు. పేదలకు నాణ్యమైన వైద్య విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో కాలేజీల నిర్మాణాన్ని పూర్తి చేయాలని నిర్ణయించిందని తెలిపారు. "గత ప్రభుత్వ హయాంలో మెడికల్ కాలేజీలు ఎన్ని మొండి గోడలతో నిలిచిపోయాయో రాష్ట్ర ప్రజలందరూ చూశారు. ఇప్పుడు మేము వాటిని పూర్తి చేస్తుంటే, ప్రైవేటు సంస్థలకు అమ్మేస్తున్నారంటూ వైసీపీ నేతలు నీచమైన రాజకీయాలు చేస్తున్నారు. ఈ విషయంపై శాసనసభలో, మండలిలో చర్చకు వస్తే సమాధానం చెప్పలేక పారిపోతున్నారు" అని ఆయన ఆరోపించారు.పీపీపీ విధానంపై జగన్‌కు కనీస అవగాహన లేదని సత్యకుమార్ ఎద్దేవా చేశారు. ఈ విధానంలో యాజమాన్య హక్కులు పూర్తిగా ప్రభుత్వం వద్దే ఉంటాయని, రాష్ట్రానికి ఎలాంటి ఆర్థిక నష్టం వాటిల్లదని స్పష్టం చేశారు. "మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్నామని ఆరోపించడం తప్పు, దానికి ఒక్కటైనా ఆధారం చూపించగలరా?" అని జగన్‌కు సవాల్ విసిరారు. రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల నిర్మాణానికి మొత్తం రూ. 8,500 కోట్లు అవసరం కాగా, ఇప్పటివరకు కేవలం రూ. 1,550 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని వివరించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిధుల కేటాయింపులో తీవ్ర వివక్ష జరిగిందని సత్యకుమార్ ఆరోపించారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలను గాలికొదిలేసి, నిధులన్నీ కేవలం పులివెందుల మెడికల్ కాలేజీకే మళ్లించారని విమర్శించారు. "జగన్ రాష్ట్రం మొత్తానికి ముఖ్యమంత్రిగా పనిచేశారా? లేక కేవలం పులివెందులకేనా?" అని ఆయన ప్రశ్నించారు. నిరసనగా బీఆర్ఎస్ 'చలో బస్ భవన్'కు పిలుపునిస్తే మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్ట్ చేయడం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతల అరెస్టులు అప్రజాస్వామికం, కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి ఇదొక నిదర్శనమని అన్నారు. అరెస్టు చేసిన వారిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.20 నెలల పాలనలో 5 సార్లు బస్సు చార్జీలు పెంచారని ఆరోపించారు. భార్యకు ఫ్రీ అని భర్తలకు, విద్యార్థులకు టికెట్ డబుల్ చేశారని ఆరోపించారు. ఇప్పటికే జీవో నెంబర్. 53, 54లతో కొత్త వాహనాలపై లైఫ్ ట్యాక్స్ పెంచి ప్రజలపై భారం వేశాడని ఫైర్ అయ్యారు. ఇలా వాహన లైఫ్ టైం టాక్సులు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం ద్వారా ప్రజల రక్తాన్ని పీల్చుతున్నాడని ధ్వజమెత్తారు. నగరానికి తలమానికంగా ఉన్న మెట్రో రైలును ఆగం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో తాము శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు కూడా లేదా అని ప్రశ్నించారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా.. ఎమర్జెన్సీ పాలనా.. అని మండిపడ్డారు.ప్రజాస్వామ్య పాలన అని రేవంత్ రెడ్డి రాక్షస పాలన సాగిస్తుందని అన్నారు. మాటల్లో రాజ్యాంగ రక్షణ.. చేతల్లో రాజ్యాంగ భక్షణ అంటూ సెటైర్లు వేశారు.

# ప్రతీ భారతీయుడి ఫోన్‌లో ఆ యాప్ ఉండాలి

సిబ్బంది అందిస్తున్న సేవలతోపాటు జాతీయ విపత్తుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేందుకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అధికారులను కోరారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'సచేత్ యాప్ ను ప్రతి ఒక్కరూ డౌన్ లోడ్ చేసుకునేలా చైతన్యం కలిగించాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ రెస్క్యూ సిబ్బందికి క్లిష్టమైన సమయాల్లో రోప్స్, గ్యాస్ కట్టర్స్, జాకెట్ వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని కోరారు. న్యూఢిల్లీలోని ఎన్డీఎంఏ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ) సంస్థ ప్రధాన కార్యాలయాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్డీఎంఏ ఉన్నతాధికారులతో సమావేశమై సంస్థ అందిస్తున్న సేవలను, చేపడుతున్న కార్యాచరణను అడిగి తెలుసుకున్నారు. ఎన్డీఎంఏ సేవలకు సంబంధించి కేంద్ర మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ప్రధానంగా తెలంగాణ, పంజాబ్, ఢిల్లీ వరదల (2025)తోపాటు సిక్కిం వరదలు, వయనాడ్ ల్యాండ్‌స్లైడ్, హిమాచల్ వరదల సమయంలో, బాలాసోర్ రైల్వే ప్రమాదం (2023), సిల్క్యారా టన్నెల్ రక్షణ చర్యల్లో(2023) భాగంగా ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అందించిన సాహసోపేత చర్యలను వివరించారు. సంస్థల నుండి యువ వాలంటీర్లను చేర్చి, 28 రాష్ట్రాల్లో 2,37,326 వాలంటీర్లు మరియు 1,300 మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇవ్వబడింది, ఈ సంస్థలతో కలిసి విపత్తు స్పందన సేవల్లో యువతను భాగస్వామ్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. విపత్తు సేవలు అందించే విషయంలో జపాన్, రష్యా, జర్మనీ, మాల్దీవులు, చిలీసహా 14 దేశాలతో అంతర్జాతీయ అవగాహన ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. అత్యధిక వర్షాలు, వరదలు, విపత్తులకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేందుకు 'సచేత్ యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 13.9 లక్షల డౌన్ లోడ్స్ చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా ఎక్కడ ఏ విపత్తు వచ్చే అవకాశం ఉందనే సమాచారం ప్రజలకు తెలుస్తుందని, తద్వారా ఆ విపత్తు నుండి బయటపడే అవకాశాలు ఉంటాయని తెలిపారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అద్భుతమైన సేవలు అందిసున్నప్పటికీ సరైన ప్రచారం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తుఫానులు, వరదలుసహా పెను ప్రమాదాలు ఏర్పడిన సమయంలో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సాహసోపేత సేవలు అందిస్తున్న విషయంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా సచేత్ యాప్ ను దేశ పౌరులంతా డౌన్ లోడ్ చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. రెస్క్యూ సిబ్బందికి జాకెట్, రోప్స్, గ్యాస్ కట్టర్స్ వంటి మౌలిక సదుపాయాలను కచ్చితంగా సమకూర్చాలన్నారు. దిశ మీటింగ్‌లో ఎన్డీఎంఏ సేవలను ఒక అంశంగా చేర్చే అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. అంతిమంగా "ప్రతి భారతీయుడు - ప్రతి విపత్తుకూ సిద్ధంగా ఉండేలా సంసిద్ధులను చేయాలని కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.పార్టీ ప్రకటించిన అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని నాకు ఎలాంటి గ్రూపుల్లేవు అని నాది బీజేపీ గ్రూపు అని స్పష్టం చేశారు. ఎవరైనా బీజేపీ అభ్యర్థికి కాకుండా ఇతరుల కోసం పనిచేస్తూ పార్టీ వ్యతిరేకంగా వ్యవహరిస్తే అలాంటి వారు కన్నతల్లికి ద్రోహం చేసినట్లేనన్నారు. అంతకంటే నీచమైన వంచన ఇంకోటి ఉండదని చెప్పారు. ఇవాళ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆ పైస్థాయి నాయకులతో బండి సంజయ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

# ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తున్న అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్



**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ చట్టాలను సరిగా అమలు చేయకుండా ఆదివాసుల హక్కులను ఉల్లంఘిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ మరియు ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ ప్రభుత్వాన్ని బలంగా డిమాండ్ చేశాయి. వేలేరుపాడు మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఆదివాసి సంక్షేమ పరిషత్ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసుల హక్కులు కాపాడటానికి ప్రత్యేక చట్టాలు ఉన్నాయి. కానీ ఆ చట్టాలను అమలు చేయకపోవడం రాజ్యాంగ విరుద్ధం. ఈ నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి," అని ఆయన ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు. ఆయన మాట్లాడుతూ, ఏలూరు జిల్లా మరియు వేలేరుపాడు ఏజెన్సీ పరిధిలో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, ఎమ్మార్వో, ఎంపీడీవో, రెవెన్యూ మరియు పంచాయతీ శాఖ అధికారులు ఏజెన్సీ చట్టాలను అమలు చేయడంలో తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు కింద ముంపుకు గురైన అనేకమంది ఆదివాసులకు ఇప్పటికీ సరైన పునరావాసం, నష్టపరిహారం అందలేదు. భూమికి భూమి ఇవ్వాలని చెప్పి అధికారాలు సంవత్సరాలుగా వాగ్దానాలకే పరిమితమయ్యాయి. నకిలీ సర్టిఫికెట్లు ఉన్నారని చెప్పి నిజమైన హక్కుదారులనే తిరస్కరిస్తున్నారు. ఇది దారుణమైన విషయం," అని కుంజా శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో, మైదాన ప్రాంతాల నాన్ ట్రైబల్స్ ఏజెన్సీ ప్రాంతాల్లోకి వలస వచ్చి, 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ స్థావరాలు కట్టి, భూకబ్జాలు చేసి, కోట్ల రూపాయల పోలవరం నష్టపరిహారం పొందారని ఆయన ఆరోపించారు. ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా పోలవరం ప్యాకేజీలు ఎవరికి ఇచ్చారో ప్రభుత్వం బహిరంగంగా వెల్లడించాలి. వేలేరుపాడు మండల కేంద్రంలో ఆర్ అండ్ బి స్థలాలు సహా అనేక ప్రభుత్వ భూములు నాన్ ట్రైబల్స్ ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. 1/70 చట్టం, 1905 భూ అక్రమ నిరోధక చట్టం, 188 జీవోలను అధికారులు ఎందుకు అమలు చేయడం లేదు?" అని ఆయన ప్రశ్నించారు. స్థానిక పంచాయతీ, రెవెన్యూ అధికారులు నాన్ ట్రైబల్స్‌కి ఎన్.ఓ.సి లు జారీ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని పేర్కొంటూ, అలాంటి అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపాలి," అని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి ఉయిక ముత్యాలరావు, ఏవీఎస్పీ మండల అధ్యక్షుడు పొట్ల మోహన్ దొర, శ్రీకాంత్, గణేష్, బ్రహ్మయ్య, పుల్లారావు, వెంకటేష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. కుంజా శ్రీను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆదివాసి సంక్షేమ పరిషత్ పొట్ల మోహన్ దొర, వేలేరుపాడు మండల అధ్యక్షుడు

# ఆరోగ్య ఆర్థిక భద్రత కల్పనకే జీఎస్టీ తగ్గింపు

## వైద్యారోగ్య శాఖ విస్తృత ప్రచారం.





**ఆలమూరు, అక్టోబర్9( అఖండ భూమి న్యూస్):**దేశ ప్రజలందరికీ ఆరోగ్య పరమైన ఆర్థిక భద్రత కల్పించేందుకే కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జీఎస్టీని గణనీయంగా తగ్గించిందని ఆలమూరు ప్రభుత్వ సామాజిక వైద్యాధికారి ఎం.శివశంకర్ అన్నారు. మండలంలోని ఆలమూరు,చొప్పెల్ల మరియు వివిధ గ్రామాల్లో గురువారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం జరిగింది. ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన ఔషధాలపై జీఎస్టీని రద్దు చేశామన్నారు. అలాగే వైద్య పరికరాలతో పాటు మరికొన్ని ఔషధాలపై ధరలపై 12 శాతం ఉన్న జీఎస్టీని 05 శాతానికి తగ్గించారన్నారు. దీనిపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న ఈనిర్ణయం పట్ల దేశ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు. వైద్యారోగ్య సిబ్బంది ప్రతిరోజూ ఇంటింటికి వెళ్లి ఆస్పత్రుల్లో అందుతున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో జీఎస్టీ తగ్గింపును వివరిస్తూ వైద్యారోగ్య సిబ్బంది బారీ ర్యాలీలు నిర్వహించారు. మండల టీడీపీ శాఖ అధ్యక్షులు ఈదల సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, చొప్పెల్ల గ్రామంలో సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య,డీసీ చైర్మన్ మెర్ల గోపాలస్వామి, కూటమి కూటమి నాయకులు ఆకుల రామకృష్ణ, నైనాల శ్రీరామచంద్రమూర్తి, నాగిరెడ్డి స్వామి,సకుమళ్ళ రాముడు, పేరూరి ప్రసాదు, పేరూరి సురేష్,గొల్లపూడి రమేష్,వైద్యారోగ్య శాఖ అధికారులు ఎమ్ఎస్ఎన్ రెడ్డి, బి.జ్యోతికుమార్, ఏవీవీ రాజా, బి.సూర్యనారాయణ, పి.శివప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, ఆర్. బాలామణి, పంచాయతీ సెక్రటరీ ఆర్ వెంకటలక్ష్మి దేవి, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ. కామారెడ్డి జిల్లా సిపిఐ కార్యాలయంలో. రైతుల సమస్యలు పరిష్కరించాలని పంటలు నష్టపోయిన రైతులను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నష్టపరిహారం అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పాశ్య పద్మ డిమాండ్ చేశారు. కామారెడ్డికి ఐదు కోట్ల , 128 లక్షల నష్టపరిహారం కేంద్ర ప్రభుత్వం ఐదు కోట్ల 128 లక్షల రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు అందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా రైతులను పంటలు నష్టపోయిన జిల్లా రైతులను అదేవిధంగా గత ఆగస్టు ఈ మధ్యనే వర్ష వల్ల నష్టపోయిన ప్రజలను ఆదుకుంటామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పడం జరిగింది కానీ ఇప్పటివరకు ఎలాంటి రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వము కాలయాపన చేయడం చేస్తుందని అన్నారు. ఇప్పటిక వ్యవసాయ శాఖ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సీతక్క హామీ ఇచ్చి నెరవేర్చకపోవడం రైతులను చిన్న చూపు చూసినట్టని. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ. ఏఐకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు . గురువారం కామారెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ. నష్టపోయిన రైతులకు ఎకరానికి 50,000 రూపాయలు ఇవ్వాలని అలాగే ఎరువులను ప్రభుత్వము కోత లేకుండా ఫ్రీగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేయాలని పంట చేతికొచ్చిన నష్టపోయిన రైతులను ఐదు లక్షలకు పైగా నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకొని ఎంత రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎరువులు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పంట చేతికి వచ్చి మొన్న కురిసిన వర్షాలకు నష్టపోయిన జిల్లాలో నష్టపరిహారంగా ఎకరానికి 50వేల రూపాయలు ప్రభుత్వము ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ గారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర భూమన్న గారు సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ గారు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. పి బాలరాజ్. తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దేవయ్య మోతే బాలరాజ్. సాయ గౌడ్ సాయిలు హనుమాన్లు ఎం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ . సిపిఐ. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం. కామారెడ్డి జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలోని రాజంపేట మండలం గుండారం మాజీ ఎంపిటిసి హాజీ నాయక్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జాజాల సురేందర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శంకర్, సీనియర్ నాయకులు లింగాల కృష్ణమూర్తి, ఎంపీటీసీ సాగర్, నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి వాలీబాల్ జట్టుకు మైనారిటీ విద్యార్థులు ఎంపిక..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి: తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర గురుకుల పాఠశాల ఎల్లారెడ్డికి చెందిన నలుగురు విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రఫత్ తెలిపారు. గురువారం గాంధారి మండలం పెట్ సంగెం గ్రామంలో నిర్వహించిన ఎంపిక పోటీలో చక్కటి ప్రదర్శన చూపారన్నారు. అక్రమ్ అండర్ 14 విభాగంలో, షేక్ అయాన్ ప్రణదీప్ గౌడ్, మహమ్మద్ అనాస్ లు అండర్ 17 విభాగంలో ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులతో పాటు పిఈటి జ్ఞానేశ్వర్ ను ప్రిన్సిపల్ రఫత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలరాజ్, మంజూర్ ఖాన్, ప్రవీణ్ కుమార్ దత్తాత్రేయ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన : కురుపాటి గణేష్ !!



**హైదరాబాద్ అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, సి కార్పొరేషన్ చైర్మన్ శ్రీయుత గౌరవనీయులైన శ్రీ నాగరిగారి ప్రీతం అన్నగారిని మర్యాదపూర్వకంగా ఆయన చాంబర్లో కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు-ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్.

# రోడ్ల అభివృద్ధికి ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా కృషి





**శంఖవరం: అక్టోబర్ 9 (అఖండ భూమి న్యూస్)** ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో రౌతులపూడి%-%శంకవరం%-%కత్తిపూడి ప్రధాన రహదారుల అభివృద్ధి పనులకు రూ.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ రహదారులు శిధిలావస్థలో ఉండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగనున్నాయని టిడిపి సీనియర్ నాయకుడు పర్వత సురేష్ తెలిపారు. పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా చూపుతున్న కృషిని ప్రశంసించారు. పెద్దిపాలెం, వేలంగి రహదారుల మరమ్మత్తులు, పునర్నిర్మాణ పనులు కూడా త్వరలో ప్రారంభమవనున్నట్లు తెలిపారు. అలాగే శంకవరం సీతారాముల స్వామి ఆలయం అభివృద్ధికి, దుర్గాదేవి ఆలయ భూకేటాయింపుకు, గ్రామ స్మశానవాటిక మరియు సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. వర్షాకాలంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి రూ.5 లక్షలతో బోర్ ఏర్పాటుచేయడం కూడా ఎమ్మెల్యే చొరవతో జరిగిందని తెలిపారు. ప్రజల మద్దతుతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా సంకల్పించారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్న ఈశ్వరుడు, ఏఎంసీ చైర్మన్ బద్ది మణి రామారావు, టిడిపి మండల అధ్యక్షుడు ఈగల దేవుళ్లు, బుర్ర వాసు, వరప్రసాద్, జట్ల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా స్వామ్యనీ ఖూనీ చేస్తున్న కూటమి ప్రభుత్వం.

## వైపాలెం బీసీవై పార్టీ ఇంచార్జి పొలిమి ఆత్మ రాములు



**యర్రగొండపాలెం అఖండ భూమి:** ప్రజాస్వామ్యాన్ని కూటమి ప్రభుత్వం ఖూనీ చేస్తుందని యర్రగొండపాలెం నియోజకవర్గ బీసీవై పార్టీ ఇన్చార్జి పొలిమి ఆత్మ రాములు అన్నారు. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ బి.సి.వై, పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడే రామ చంద్ర యాదవ్ (నక్కపల్లి) రాజయపేటలో భూములు కోల్పోతున్న మచ్చ కారులు బాధితులు చెప్పటిన దీక్షకు సంఘీభావం తెలపడం కోసం వస్తుంటే మార్గ మధ్యలో అడ్డుకోవడం హేయమైన చర్య అన్నారు. ప్రజల వద్దకు రానీయకుండా మా పార్టీ అధినేతను అడ్డుకోవడం సబబు కాదన్నారు. ఈ చర్య ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించడం కాదా అని అన్నారు. కూటమి ప్రభుత్వం రాజ్యాంగం విరుద్ధం, కారేడు గిరిజన రైతులు తరుపున పోరాడితే ఆంక్షలు విధించి ఉద్యమని నీరు గార్చారు. కోర్టు నుండి ఆర్ధర్ తెచ్చుకొని ప్రజల మధ్యకు వెళ్లవలసిన పరిస్థితి వచ్చింది నాడు కారేడు నేడు నక్కపల్లి ఉద్యమం మొదలగు ప్రజా పోరాటాలలో వాళ్ళ సమస్యలను తెలుసుకోవడానికి నేరుగా బాధితులు వద్ద వెళ్లాలన్న కోర్టు ఆర్డర్ తెచ్చుకొని వెళ్ళవలసిన పరిస్థితి వస్తుంది ఇది ఎక్కడ ప్రజా స్వామ్యం అని అన్నారు. కూటమి ప్రభుత్వం బడా బాబులకు కట్టబెట్టిన ప్రైవేట్ కంపెనీల దురాగతాలను ఎండగడతారు అని బయంతోటి ప్రజా నాయకులను అడ్డు కుంటున్నారు. ప్రతి పక్షాని చంపేస్తూ అమాయక ప్రజల భూములను కాజేస్తూ బడా బాబుల కంపెనీలకు కట్టబెట్టడం ఇది దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నాము నాడు వైసీపీ నేడు కూటమి నియంత పోకడలను అవలంబిస్తూ ప్రశ్నించే గొంతుకలపై కత్తి పెట్టడం విడ్డూరం గత ప్రభుత్వంనికి ఈ ప్రభుత్వానికి తేడా ఏముందని ప్రశ్నించారు.ప్రజా సమస్యలపై పోరాడుతున్న రామ చంద్ర యాదవ్ పై కేసులు బనాయించి దీక్షకు వెళ్ళకుండా చేయడం పిరికి పంద చర్య ఇది ముమ్మాటికి అగ్ర పార్టీలు బడుగు బలహీన వర్గాల నాయకత్వనీ అనగ త్రొక్కడానికి చేస్తున్న కుట్రలో భాగమేనాని నుండి పడ్డారు. ఎన్ని అవాంతరాలు కలిగించిన మా నాయకుడు వెన్ను తిరిగే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్ర ప్రజలు బడుగు బలహీన వర్గాలు రాజకీయ మార్పు కోసం ఎదురు చూస్తున్న తరుణంలో బలహీన వర్గాల రాజ్యాధికారని ఆ ద్రోహించే లక్ష్యంగానే పార్టీ ఉద్భవించిందని అన్నారు. ఇటు వంటి చర్యలను ప్రభుత్వం మానుకోకపోతే బారీ మూల్యం చెల్లించవలసి ఉంటుందని అని పొలిమి ఆత్మ రాములు హెచ్చరించారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసిన మల్లి సాల టిడిపి నాయకులు



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక శివకేశుల ఆలయం వద్ద జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూను మల్లి సాల క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ముంద్రు ఎర్రబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, తొట్టిపూడి నాగేశ్వరరావు, పల్లికొండ భద్రం, కానవరెడ్డి రామకృష్ణ, సియాధుల పెద్దకాపు, ఇంజరపు దుర్గ బాబు, గుమ్మల్ల అనంతలక్ష్మి, ముత్తా రాజబాబు, ఇంజిరపు రాజు, గాలింకల భీమరాజు, కానవరెడ్డి శ్రీను, మిరియాల సత్యనారాయణ, ఐతు మహాలక్ష్మి, సర్వసిద్ధి రాము, చాత్రాది జగ్గారావు, గంజేటి మూలాస్వామి, నరమాల నాగు, చందక రమేష్, గీసాల సతీష్,ఐతు నాగు, చీకట్ల శ్రీను, బొమ్మిడి చక్కరావు, జనసేన నాయకులు చింతా సురేష్ కుమార్, జాజుల ఫణీ బాబు, ఐతురాజు, సర్వసిద్ధి దుర్గ, కొండీపూడి రమణ, బండారు చిన్ని, కొండిపూడి పద్దరాజు తదితరులు పాల్గొన్నారు

# నల్లగుంట్ల ఎస్సీ కాలనీ ప్రజల దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**దోర్నాల అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల మండలం నల్లగుంట్ల ఎస్సీ పాలెంలో ఎన్నికల సమయంలో నీటి సమస్య అధికంగా ఉండడంతో వైస్సార్సీపీ గ్రామ నాయకులు, దోర్నాల మండల పార్టీ అధ్యక్షులు ఘంటా రమణారెడ్డి గౌరవ శాసనసభ్యులు దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ వెంటనే గ్రామంలో బోరు వేయించారు. ఈ సందర్భంగా ఇవాళ స్థానిక వైసీపీ నాయకులు మొద్దు తిరుపతి రావు ఆ యొక్క బోరుకు మోటార్ బిగించి నీటి సరఫరా చేశారు. ఈ సందర్భంగా తమ ఎస్సీ కాలనీకి దాహార్తిని తీర్చిన శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ కి, మండల పార్టీ అధ్యక్షులు ఘంటా రమణారెడ్డి కి, స్థానిక వైసీపీ నాయకులు మొద్దు తిరుపతి రావు కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్,చొప్పెల్ల లో విజిలెన్స్ ఎవేర్నెస్ కార్యక్రమం.




**ఆలమూరు, అక్టోబర్ 9( అఖండ భూమి న్యూస్):**అ వినీతిరహిత వికసిత్ భారత్ లక్ష్యంగా అందరూ పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు విజిలెన్స్ అధికారి ఈదర రాంబాబు కోరారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు చొప్పెల్ల శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను ఈరోజు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న విజిలెన్స్ కార్యక్రమాల్లో భాగంగా తమ బ్యాంక్ రాష్ట్రవ్యాప్తంగా మూడునెలల పాటు ఉద్యోగుల కు, ఖాతాదారులకు అవినీతికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వ హిస్తోందన్నారు.మన దేశ ఆర్థిక, రాజకీయ సత్యనిష్ఠ ప్రతిజ్ఞ చేసారు. అనంతరం బ్యాంకు కార్యాలయం నుండి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి గుడిసెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఓడి ఎం లక్ష్మీ చైతన్య,మేనేజర్ కే ఉదయ్ కుమార్ దొర, ఆఫీసర్స్ ఎం సాగర్,ఆర్ సంతోష్ కుమార్, బొల్లిపొ కీర్తన, వడ్డీ రవికుమార్, సిబ్బంది లక్ష్మి, రాంబాబు, దుర్గయ్య,చందు, యానిమేటర్స్, అధిక సంఖ్యలో డ్వాక్రా మహిళలు, ఖాతాదారులు పాల్గొన్నారు.

# బాయిజమ్మ సాయిసేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో కీ"శే" కారుకూరి శ్రీనాథ్ మహర్షి జ్ఞాపకార్థంగా సాయి భోజన్ పంపిణీ





**బెల్లంపల్లి అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లాబెల్లంపల్లిలో బెల్లంపల్లి వాస్తవ్యులు కీ"శే"కారుకూరి శ్రీనాథ్ మహర్షి జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఆర్థిక సహకారంతో గురువారం మధ్యాహ్నం సాయి భోజన్ అన్నదానం పంచినట్లు సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలోని పలు చోట్ల యాచకులకు,మానసిక వికలాంగులకు,వృద్ధులకు, అనాథలకు,రోగులకు,పేదవారికి, అన్నదానం పంచినట్లు పేర్కొంటూ, బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం సేవే లక్ష్యం సేవే మార్గంగా,మానవసేవే మాధవసేవ అని త్రవిద్య,త్రవిద్య, త్రయాక్షర్ సేవా ట్రస్ట్ ద్వారా తెలియజేస్తూ.ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్ ట్రస్ట్ సభ్యులు,సేవకులు తదితరులు పాల్గొన్నారు.ట్రస్ట్ మేనేజర్- 8106550532 ట్రస్ట్ ఫౌండర్స్ 9959269975,9949041595, దాతలు అన్నదానం చేయడానికిదాతలు ఎవరైనా ముందుకువస్తే ఈ నంబర్ లను సంప్రదించాలని వారు కోరారు...

# బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రసాదును పరామర్శించిన వెంకటస్వామి



**ఆలేరు అక్టోబర్ 9. (అఖండ భూమి న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పోకల జీరాం ప్రసాద్ ఇటీవల ఊపిరితిత్తుల సమస్యలకు గురై హైదరాబాదులోని ఎల్బీనగర్ లో గల కేర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ప్రజా పోరాట సమితి (పి ఆర్ పి ఎస్) రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి గురువారం నాడు హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నాగిల్ల యాదయ్య, బర్రె సంజీవ, సుంచు సైదులు, తదితరులు పాల్గొన్నారు....

# పల్లె దవఖానాను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**యాదగిరిగుట్ట అక్టోబర్ 9. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపూర్ గ్రామంలోని పల్లె దవఖానాను గురువారం నాడు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దవఖానాలోని ఓపి రిజిస్టర్ ను తనిఖీ చేశారు. రోజు ఎంత మంది రోగులు హాస్పిటల్కు వస్తున్నారని ఈ సందర్భంగా ఆయన వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి ఎన్ని మందులు అందుబాటులో ఉన్నాయి, అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. గత నెలలో దవాఖాన పరిధిలో ఎన్ని ప్రసవాలు అయ్యాయి, ఏ ఏ హాస్పిటల్లో అయ్యాయో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన వారి నుండి పొందిన సమాధానంతో సంతృప్తి పొందారు. అనంతరం హాస్పిటల్ డాక్టర్, ఏఎన్ఎం లను శాలువాలతో సత్కరించారు.....

# రిజర్వేషన్ల జీవో, నోటిఫికేషన్ పై హైకోర్టు స్టే




**ఆలేరు అక్టోబర్ 9. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 9ని సవాల్ చేస్తూ, హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే జీవోపై హైకోర్టు స్టే విధించింది. ప్రభుత్వం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై రెండు రోజుల పాటు వాదనలు విన్న హైకోర్టు జీవోతో పాటు ఎన్నికల నోటిఫికేషన్ పై స్టే ఇచ్చింది. ప్రభుత్వం, పిటిషనర్ దీనిపై మరిన్ని వివరాలతో రెండు వారాల్లో కౌంటర్ దాఖల్ చేయాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు నిర్ణయంతో నెల రోజులపాటు ఎన్నికలు వాయిదా పడే అవకాశం ఉంది. ఈ నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వేచి చూడాల్సిందే.

## టౌన్ ప్లానింగ్‌లో నిర్లక్ష్యం సహించం : కమిషనర్ హెచ్చరిక




**చిలకలూరిపేట అక్టోబర్ 09( అఖండ భూమి న్యూస్) :** పురపాలక సంఘంలో పట్టణ ప్రణాళిక, ఆక్రమణలు, అనధికార నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలో ఎల్.ఆర్.ఎస్. (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) పథకాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.పట్టణంలో ఉన్న ఆక్రమణలు మరియు అనధికార నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, వాటిని తక్షణమే తొలగించాలని కమిషనర్ సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా, రోడ్లు మార్కింగ్ బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు మాట్లాడుతూ, "టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన ఉద్యోగస్తులు ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము. పట్టణ ప్రణాళికకు సంబంధించిన పనులను త్వరతిగతిన పూర్తి చేయాలి," అని హెచ్చరించారు. పట్టణ అభివృద్ధిలో టౌన్ ప్లానింగ్ విభాగం కీలక పాత్ర పోషిస్తుందని, పనులు ఆలస్యం కాకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులందరిపై ఉందని కమిషనర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ టిపిఎస్, టిపిబివో, లారెన్స్ సెక్రటరీలో తదితరులు ఉన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టు సున్నిపెంటలోచిరుత పులి గోరు మరియు కణితి యొక్క కొమ్ము లభ్యం




**శ్రీశైలం అఖండభూమి న్యూస్ అక్టోబర్ 9 సున్నిపెంట:** జి. విఘ్నేశ్ అప్పావు. డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ ఆత్మకూరు వారికి అందిన సమాచారము మేరకు బబితా కుమారి, సబ్ డివిజినల్ ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీశైలం వారి ఆధ్వర్యంలో యం.పరమేశులు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీశైలం రేంజ్, మరియు కుమారి ప్రణతి భాయి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఆత్మకూరు వారు సిబ్బందితో కలసి పాత నుండిపెంటలో తనిఖీలు నిర్వహించడం జరిగినది. ఈ తనిఖీలో వై. చెన్నరెడ్డి అనే వ్యక్తి గృహమునందు ఒక చిరుత పులి గోరు మరియు కణితి యొక్క కొమ్ము దొరికినవి. అటవీ వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం ఇవి కలిగి వుండడం నేరము, అందువలన ప్రజలందరికి తెలియజేయడం ఏమనగా వన్యప్రాణులకు సంబంధించిన వస్తువులు ఏవైనా ఉన్నచో అనగా చర్మము, కొమ్ములు, గోర్లు, దంతములు మొదలైనవి ఉన్నచో వాటిని తీసుకోని వచ్చి ఫారెస్ట్ అధికారులకు స్వాధీన పరచవలెను, లేనిచో అటవీ వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం ఇలాంటివి ఉన్నచో కేసు నమోదు చేసి కఠిన చర్యలు ఫారెస్ట్ శాఖ పరిధిలో ఉంటాయి అట్టి వారుశిక్షల కు అర్హులు గా భావించిఅట్టి అట్టివారికి శిక్షలు పడేఅవకాశము వున్నది అని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ యం.పరమేశులు ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఇలాంటి వస్తువులు ఏవైనా ఉన్నచో వెంటనే ఫారెస్ట్ అధికారులకు తెలిపి అటవీశాఖ అధికారుల మన్ననలు పొందేలా ఉండాలే తప్ప కఠిన చర్యలకు ఎవరు గురి కావద్దని రేంజ్ ఆఫీసర్ యం పరమేశులు ఈ సందర్భంగా,తెలిపారు

## సచివాలయ ఉద్యోగుల మండల కార్యవర్గం ఎన్నిక

అధ్యక్ష,ప్రధాన కార్యద ర్శులుగా కొర్రు అనిల్ బాబు,బి.నాగార్జున.



**అనంతగిరి,అక్టోబర్09, అఖండ భూమి న్యూస్:** ఎజన్సీ ముఖ ద్వారం బొడ్డవర సాయి భవాని ఫంక్షన్ హాల్లో నందు గురువారం అనంతగిరి మండల గ్రామ సచివాలయ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అందులో భాగంగా మండల అధ్యక్షులుగా కొర్రు అనిల్ బాబు,ప్రధాన కార్యదర్శిగా బి. నాగార్జున ఎన్నికయ్యారు, అలాగే మండల కార్యవర్గంలో కన్వీనర్ గా ఎస్.మహేశ్వర రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్.చంటి,సహా అధ్యక్షులుగా శెట్టి కొండబాబు, సిహెచ్.భాస్కర రావు, కె.సూరిదమ్మా ఉపాధ్యక్షులు గాను కె.కృపనందం, పూజారి గణేష్,అడపా శరత్ ట్రెజరర్ గా కమిడి రవికుమార్, డిప్యూటీ ట్రెజరర్ గా శెట్టి.లక్ష్మణ్ దాసులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు మాట్లాడుతూ..గ్రామ సచివాలయం ఉద్యోగస్తులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామన్నారు, అలాగే ఆంధ్రప్రదేశ్ గ్రామ,వార్డు సచివాలయ సంక్షేమ సంఘం బలోపేతానికి కట్టుబడి పని చేస్తామని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముందుండి నడిపించేందుకు బాధ్యతయుతంగా ఉంటామని వారు తెలిపారు. అనంతరం సచివాలయం ఉద్యోగులు డిమాండ్లను తీర్మానం చేసి అమోదించారు, సచివాలయ సిబ్బంది తీర్మానం చేసిన వాటిలో నోషనల్ ఇంక్రిమెంట్, ఖచ్చితమైన జాబ్ చార్ట్ అమలు చేయాలనీ,గత 9 నెలల బకాయిల ఏరియాస్ వెంటనే విడుదల చేయాలని,పదోన్నతి ఛానల్ కల్పించాలని,పెండింగ్ లో ఉన్న 4 డిఎలు తక్షణమే విడుదల చేయాలనివారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం పరిధిలో గల అన్ని గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావుకు పలువురి పరామర్శ




**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు తండ్రి రామవరం గ్రామ సీనియర్ టిడిపి నాయకులు అడబాల ముసలయ్య (చంటి) అనారోగ్యంతో కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ అక్టోబర్ 7వ తేదీ మృతి చెందారు. అడబాల వెంకటేశ్వరరావును పరామర్శించేందుకు కూటమి నాయకులు, అధికారులు ప్రజలు జగ్గంపేట మండలం రామవరం గ్రామంలోని ఆయన స్వగృహానికి వస్తున్నారు. గురువారం కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ, గండేపల్లి వైస్ ఎంపీపీ కుంచే రాజా, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, కొత్త బైరవకృష్ణ, క్లస్టర్ ఇన్చార్జి పైడిపాల సూరిబాబు, భూపాలపట్నం ప్రసాద్, కాకినాడ జిల్లా టిడిపి మీడియా కోఆర్డినేటర్ ఉండవల్లి వీర్రాజు, తిరుమలరాజు మురళి రాజు, జగ్గంపేట మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్, జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ శివ, అడ్వకేట్ దంతులూరి కృష్ణంరాజు, డ్రిల్ మాస్టర్ శ్రీను, కింగం రామకృష్ణ, పల్లికొండ భద్రం, తొట్టిపూడి నాగేశ్వరరావు, మంతెన రవిరాజు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ఏపీవో జీవీ రమణ కుమార్, రామవరం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయ కమల్ తదితరులు అడబాల చంటి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించి వెంకటేశ్వర రావు కి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలి....

పార్టీ నాయకులను ఆదేశించిన ముఖ్యమంత్రి....



**హైదరాబాద్ అక్టోబర్ 9. (అఖండభూమి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకు వెళ్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పార్టీ అభ్యర్థులను ఖరారు చేసి, బి ఫారాలు ఇవ్వాలని పార్టీ నాయకులు ఆదేశించారు. నో డ్యూ పత్రాలు ఇప్పించాలని సూచించారు. పార్టీ నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంచార్జి మంత్రులు, ముఖ్య నాయకులతో చర్చించి అభ్యర్థులను ఖరార్ చేయాలని అన్నారు. ఎంపీపీలు, చెప్పి చైర్మన్ పదవుల ఎంపికపై పిసిసి నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసుపై పిసిసి అధ్యక్షులు పర్యవేక్షించాలని చెప్పారు. తొలి విడత అభ్యర్థుల జాబితాను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు....

# అయ్యప్ప స్వాములకు భక్తి బిక్ష గోకవరం లో కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రారంభం



**గోకవరం, అక్టోబర్ 09:(అఖండ భూమి న్యూస్) తూర్పుగోదావరి జిల్లా :** గోకవరం పట్టణంలోని ఎస్.కే. కల్యాణ మండపంలో ఈ నెల 10వ తేదీ నుంచి అయ్యప్ప స్వాములకు మధ్యాహ్న భోజన బిక్ష కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ బిక్ష కార్యక్రమాన్ని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గురువారం ఈ వివరాలను మీడియాకు తెలియజేసిన కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు మరియు ఇతర మాలధారులు తమ దీక్ష కాలంలో నియమ నిష్టలతో కొనసాగుతారు. ఆ సమయంలో వారికి భోజన సౌకర్యం కల్పించడం భక్తి కర్తవ్యం. అందుకే ప్రతి రోజు మధ్యాహ్నం రుచికరమైన, సాత్వికమైన వంటకాలతో బిక్ష ఏర్పాటు చేస్తున్నాం," అని తెలిపారు.

**దీక్ష స్వాముల కోసం భక్తి సేవ**

ఆయన మాట్లాడుతూ, గత ఏడాది కూడా గోకవరం మండలంతో పాటు పలు ప్రాంతాల నుండి వచ్చిన అయ్యప్ప స్వాములు ఈ బిక్ష సేవలో పాల్గొని ఆశీర్వాదాలు అందుకున్నారని గుర్తుచేశారు. ఆ అనుభూతి మాకు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని ఇచ్చింది. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా బిక్ష కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహిస్తున్నాం," అని శ్రీనివాసరావు అన్నారు.

**ఆయన స్వాములందరినీ ఆహ్వానిస్తూ**

దీక్షలో ఉన్న ప్రతి అయ్యప్ప స్వామి, ఈ భక్తి బిక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని భోజన సేవలో పాల్గొనాలి. ఇది మన భక్తి పరంపరను కొనసాగించే పవిత్ర అవకాశంగా భావించాలి," అని పిలుపునిచ్చారు.

**బిక్ష వివరాలు**

ఈ నెల 10వ తేదీ నుండి రోజువారీగా మధ్యాహ్నం 12 గంటలకు గోకవరం ఎస్.కే. కల్యాణ మండపంలో భోజన బిక్ష అందుబాటులో ఉంటుంది. స్వాములందరికీ సత్కారం, ఆతిథ్య సౌకర్యాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## రామసముద్రం జడ్పీపి హెచ్ఎస్ స్కూల్లో జీఎస్టీ గురించి అవగాహన




**పుల్లలచెరువు అఖండ భూమి అక్టోబర్ 9 న్యూస్:** త్రిపురాంతకం మండలం లోని జెడ్ పి హెచ్ ఎస్ రామసముద్రం స్కూల్ లో మంగళవారం జిఎస్టి గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ ప్రోగ్రాము జరిగినది ఈ ప్రోగ్రాము కు స్పెసల్ ఆఫీసర్ గా త్రిపురాంతకం ఎంఈఓ-2 %ు% రాజశేఖర్ రెడ్డి ని గవర్నమెంట్ వారు స్పెషల్ ఆఫీసర్ గా చేసారు అలాగే పాఠశాల హెడ్ మాస్టర్ సిహెచ్ రమేష్ బాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగినది అలాగే స్టూడెంట్స్ జిఎస్టి గురించి వాటి లాభాలా గురించి అలాగే నష్టాల గురించి మాట్లాడారు. భారతదేశంలో వస్తువులు మరియు సేవల పన్ను (జిఎస్టి) ప్రయాణం రెండు దశాబ్దాల క్రితం ప్రారంభమైంది. దీనిని మొదట 2000 లో వాజ్‌పేయి ప్రతిపాదించారు.%జూఖుఎ%జీఎస్టీ నమూనాను రూపొందించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసిన ప్రభుత్వం. సంవత్సరాల తరబడి సంప్రదింపులు మరియు చర్చల తర్వాత, రాజ్యాంగ (122వ సవరణ) బిల్లు 2016లో ఆమోదించబడింది, ఇది ఏకీకృత పన్ను విధానానికి మార్గం సుగమం చేసింది. వి ఏ టి, సేవా పన్ను మరియు ఎక్సైజ్ సుంకం వంటి బహుళ పరోక్ష పన్నులను భర్తీ చేస్తూ, జూలై 1, 2017న జిఎస్టిఅధికారికంగా అమలు చేయబడింది. దీని పరిచయం భారతదేశ పన్ను సంస్కరణలో ఒక ప్రధాన మైలురాయిగా నిలిచింది, పన్నులను సరళీకృతం చేయడం, సమ్మతిని మెరుగుపరచడం మరియు ఏకీకృత జాతీయ మార్కెట్‌ను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది.. అలాగే బాగా మాట్లాడిన విధార్థులకు వారికీ బహుమతులు ప్రధానము ఎంఈఓ చేతులు మీదుగా ఇచ్చారు అలాగే ఈ కార్యక్రమములో రామసముద్రం విలేజ్ పంచాయతీ కార్య దర్శి మేడం అలాగే వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రిన్సిపల్ రమేష్ బాబు స్టాఫ్ మీరావలి .రామారావు . అలా భక్ష సుమలత . బాలు నాయక్ .సాంబశివరావు . పాఠశాల స్టాఫ్ అందరు పాల్గొని ఈ కార్య క్రమమును ఘనముగా విజయవంతము చేసినరు .

## అంబేద్కర్ ఈ దేశ గౌరవం అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టటం హేయమైన చర్య




**చిలకలూరిపేట అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన ఘటనపై చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించారు. దళితులను రెచ్చగొట్టి రాష్ట్రంలో అలజడులు సృష్టించాలనే దురుద్దేశంతో ఈ చర్యలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు.

**"అంబేద్కర్ విగ్రహం అంటే దేశ గౌరవం ు**

ఈ దారుణ ఘటనకు బాధ్యులైన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని, గత ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ బాబు పై దాడి జరిగినప్పుడు దళితులపై జరిగిన దాడులపై ఒక్క మాట మాట్లాడని నాయకులు ఇవాళ దళితులను ఉద్ధరించినట్టుగా మాట్లాడటం హాస్యాస్పదమని వారు పేర్కొన్నారు. దళితులపై దాడి చేసిన వారిని ప్రమోషన్ ఇచ్చి పక్కన కూర్చోబెట్టుకొని సెల్ఫీలు దిగిన జగన్ కూడా ఈ రోజు దళితుల గురించి మాట్లాడుతుంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని టీడీపీ నాయకులు విమర్శించారు.ఈ ఘటనలో జగన్‌ను కూడా ఏ2 నిందితుడిగా చేర్చాలని చిలకలూరిపేట టీడీపీ శ్రేణులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ , ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి , రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఇనగంటి జగదీష్ , నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండా వీరయ్య , చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, దళిత ముఖ్య నాయకులు, పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

సిజెఐ బి ఆర్ గవాయ్ పై తాడి ఘటన న్యాయ వ్యవస్థను దెబ్బతీసేందుకు చేసిన కుట్రనే....

సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి...




**భువనగిరి అక్టోబర్ 9. (అఖండభూమి న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో నిత్యం ప్రజల కోసం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించే ప్రజల గొంతుగా నిలుస్తున్న సిపిఐ అభ్యర్థులను గెలిపించి, ప్రజా పోరాటాలకు ఊతం ఇస్తూ, గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రజలను కోరారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ఉప్పల ముత్యాలు అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడుతూ శాసనసభ, పార్లమెంటు ఎన్నికల నుండి కాంగ్రెస్ పార్టీతో ఈ రాష్ట్రంలో సిపిఐ అవగాహనతో ఉన్న నేపథ్యంలో, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కలిసి పని చేయడానికి సిపిఐ సిద్ధంగా ఉందని అన్నారు. సిపిఐ పార్టీకి బలం ఉన్నచోట్ల జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లుగా పోటీ చేసే స్థానాలకు సీట్ల సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీతో పాటు సిపిఎం, ఇతర వామపక్ష పార్టీలతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికలలో ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి ప్రజాస్వామ్య పునాదులపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఈ దాడిని భారతీయ సమాజం ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేశ న్యాయ వ్యవస్థకు ప్రతీక అని, ఆయనపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య పునాదులపై దాడి చేయడమేనని అన్నారు. దాడికి పాల్పడిన మతోన్మాద, మనువాది, న్యాయవాది రాకేష్ కిషోర్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు గోదా శ్రీరాములు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు బోలగాని సత్యనారాయణ, చెడే చంద్రయ్య, జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య, బండి జంగమ్మ, కళ్లెం కృష్ణ, ఎండి ఇమ్రాన్, చెక్క వెంకటేష్, ఏశాల అశోక్, చిగుర్ల లింగం, పేరబోయిన మహేందర్, తదితరులు పాల్గొన్నారు....

## జై భీమ్,జై పూలే,జై భారత్ !!



**అంబేద్కర్ భవన్ నల్గొండ అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** అందరికీ జై భీమ్ లు........మన్యవార్ కాన్సిరాం 19 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలో అంబేద్కర్ భవన్లో మాదిగ %యుఎ%. చైర్మన్, మరియు మాస్ మహనీయుల ఆశయ సాధన సేవ సంఘం స్టేట్ చైర్మన్ పెరిక కరణ్ జయరాజు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం మన్యశ్రీ కాన్సిరాం 50 ఏళ్ల దేశ స్వతంత్ర స్వర్ణోత్సవాలను నిరసిస్తూ. స్వతంత్రం భారతదేశంలో ప్రజలు అస్వతంత్రులుగా ఎందుకు బ్రతుకుతున్నారు అని 1997 -98 ఆగస్టు 15 నుండి 1వ సంవత్సరకాలం. దేశ వ్యాప్తంగా 5 వేల కిలోమీటర్లు పర్యటించి ఢిల్లీలో పెద్ద బహిరంగ సభ పెట్టి అగ్రకుల పాలవర్గన పై సింహగర్జన చేశాడు. ఆ స్ఫూర్తి నేడు కరువైంది. అయినా మనం కాన్సిరాం పోరాటంతో ప్రేరణ చెంది 75 ఏళ్ల దేశ స్వతంత్ర వజ్రోత్సవాలను అదే దృష్టితో చూద్దాం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాస్ జిల్లా అధ్యక్షులు కత్తుల జగన్ కుమార్,మాస్ గౌరవాధ్యక్షులు కత్తుల షణ్ముఖ కుమార్, సీనియర్ అడ్వకేట్ ఎండి నజీరుద్దీన్, మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు, దళిత జిల్లా సీనియర్ నాయకులు పెరిక ఆదిత్య రాజ్, మాస్ జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల తులసి దాస్,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్, మాస్ నియోజకవర్గ అధ్యక్షులు చింత శివరామకృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తుల సన్నీ, మాస్ పట్టణ అధ్యక్షులు విరిగి ప్రసాదు ,కవి రచయిత మోత్కూరు శ్రీనివాస్, దళిత యువజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు చింత లక్ష్మణ్, యువజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు పుల్లెంల సందీప్, స్వేరో జిల్లా అధ్యక్షులు అనుముల సురేష్, మాస్ పట్టణ సెక్రెటరీ బుర్రి స్వామి, బకరం సైదులు , పెరిక నారాయణ, కత్తుల హరి తదితరులు పాల్గొన్నారు...

## నేడు రాష్ట్ర బంద్ కు టిఆర్పి పిలుపు...



**ఆలేరు అక్టోబర్ 9. (అఖండభూమి న్యూస్):** బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం వ్యవస్థాపక అధ్యక్షులు చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న ఆరోపించారు. తాజా పరిణామాలపై రేపు రాష్ట్ర బంద్కు పిలుపునిచ్చినట్లు చెప్పారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు బీసీలు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు....

## బీసీల నోటికాడికి ముద్దను లాగేసుకున్నారు....

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు కృష్ణయ్య....



**ఆలేరు అక్టోబర్ 9. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంపై బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ద్వారా బీసీల నోటికాడి ముద్దను లాగేసుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ తొందరపాటు నిర్ణయాల వల్లనే బీసీలకు అన్యాయం జరిగిందని అన్నారు. సాయంత్రంలోగ ప్రభుత్వ స్పందనను చూసి, రాష్ట్ర బందుకు పిలుపునిస్తామని స్పష్టం చేశారు....

# మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ.

**యాదగిరిగుట్ట అక్టోబర్ 9. (అఖండభూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన ఓట్ చోర్, గద్దిచోడ్ కు మద్దతుగా గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబ, రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ల పిలుపుమేరకు ఈ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ దేశంలో ప్రతిపక్షాలకు అవకాశం దక్కకుండా ఉండేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఓట్ల దొంగతనం చేసి, అడ్డదారిలో అధికారం చేపడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ సాక్షాదారులతో సహా ఎన్నికల కమిషన్ చేసిన తప్పులను, సుప్రీంకోర్టులో బయటపెట్టినప్పటికీ తమ అహంభావ వైఖరి మారకుండా, తమ తప్పులను సరిదిద్దుకోకుండా నైతిక విలువలకు తిలోదకాలు ఇస్తూ అధికారంలో కొనసాగుతున్నారని మండిపడ్డారు. రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంస్థలను సైతం తమ పార్టీ అనుబంధ సంఘాలుగా మార్చుకున్న బిజెపి ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. దొంగ ఓట్లను సృష్టించి, నిజమైన ఓట్లను తొలగించి అనేక సార్లు అధికారం చేపట్టిన బిజెపి అసలు రంగును ప్రజలు గుర్తించి రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీకి మద్దతుగా మహిళా కాంగ్రెస్ నాయకులు సంతకాల సేకరణ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. దొంగ ఓట్ల నాయకులు ప్రజల భవిష్యత్తును చోరీ చేస్తే ఎందుకు అనేక కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య



వ్యవస్థను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తూ, దేశవ్యాప్తంగా దొంగ ఓట్ల తతంగాన్ని ప్రచారం చేస్తుందని చెప్పారు. ప్రజల ఓటు హక్కు పవిత్రమైందని, దానిని దొంగిలిస్తే ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమేనని స్పష్టం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అధికార దుర్వినియోగంతో ప్రజల నిర్ణయాన్ని తిరగరాస్తున్నారని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో నిజమైన ఓటర్ల తొలగింపు, బోగస్ ఓట్ల చేర్పింపు ద్వారా నేటి వరకు బిజెపి గద్దెనెక్కుతూ తమ అధికార దాహాన్ని తీర్చుకుంటుందని విమర్శించారు. లక్షలలో ఓట్లను దొంగిలించి, మద్యం, డబ్బు పంపిణీ వంటి చర్యలపై కేంద్ర ఎన్నికల సంఘం సరైన నిఘా పెట్టి, ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు, ప్రజల హక్కు దాని రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అవగాహన కల్పిస్తూ, దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అండెం





సంజీవరెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాలపు వనజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రేణుక, ఝాన్సీ, కళ, విజయలక్ష్మి, మౌనిక, ఉపేంద్ర, లక్ష్మి, నరసమ్మ, ఉమా, మంజుల, విజయ భాయ్, రజని, గవ్వల లక్ష్మి, లావణ్య, విజయలక్ష్మి, యాదమ్మ, నరసమ్మ, మండల నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షురాలు, తదితరులు పాల్గొన్నారు....

# ఆర్ఎస్ఎస్, బిజెపి మతోన్మాద అరాచక శక్తుల దాడులు పెరిగిపోతున్నాయి




సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ పై బూటు దాడిని ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఖండించాలి....

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జనార్ధన్ పిలుపు....

**ఆలేరు అక్టోబర్ 9.(అఖండభూమి న్యూస్):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుభాష్ రామకృష్ణ గవాయ్ పై మతోన్మాది, మనువాద న్యాయవాది బూటు విసరడంపై దేశ ప్రజలు తీవ్రంగా పరిగణించి, హాలో ఆర్ఎస్ఎస్, బిజెపి మతోన్మాద, అరాచక శక్తుల దాడులను అత్యంత కిరాతకమైనవిగా గుర్తించి, రాజ్యాంగ వ్యవస్థలను బిజెపి తమ పార్టీ అనుబంధ సంస్థలుగా మార్చుకోవడానికి వ్యతిరేకిస్తూ ప్రజలు ప్రజా పోరాటాలలోకి రావాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ ప్రజలను కోరారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మారక విగ్రహం ముందు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని ఖండిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ, అమిత్ షా నాయకత్వంలోని పాలనలో అత్యుత్తమమైన వారిని చెప్పబడుతున్న దేశ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. దేశ అత్యున్నత న్యాయమూర్తికే రక్షణ లేనప్పుడు ఈ దేశ ప్రజల పరిస్థితి ఏమిటి అని అన్నారు. దేశంలో అనేకచోట్ల ఆదివాసి, లౌకిక శక్తులు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, ప్రజలపై దాడులు నిత్య కృత్యం అవుతూ, పంతు లేకుండా జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో భాగంగానే ఒక దళితుడైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడులు జరగడం, దేశ ప్రజలపై జరిగిన దాడిగా అభివర్ణించారు. బిజెపి నేతృత్వంలోని పాలెం లో ప్రజలకు నిత్యం హెచ్చరికలను జారీ చేస్తూ, ఆర్ఎస్ఎస్, బిజెపి మతోన్మాదులు దాడులు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితులలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఐక్యంగా ఆర్ఎస్ఎస్, బిజెపి నేతృత్వంలోని పాలన అరాచకాలను ఎదుర్కొనేందుకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, ప్రజా సంఘాల జిల్లా, డివిజన్ నాయకులు చీరబోయిన కొమురయ్య, అన్నెడ్డి బాల్రెడ్డి, మామిడాల బాల మల్లేష్, ఇక్కిరి శ్రీనివాస్, చింతకింది సత్యనారాయణ, వంగాల నరసింహారెడ్డి, దార యాదగిరి, కళ్లెపు చంద్రయ్య, ఇక్కిరి బీరయ్య, కోల క్రాంతి, సుంచు రాములు, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు....

# ఆరోగ్య శ్రీ బకాయిలు ఎగ్గొట్టడమేనా జగన్ పేదలకు అందించిన గొప్ప కార్పొరేట్ వైద్యం : ప్రత్తిపాటి

జగన్ నర్సీపట్నం పర్యటన మూడు అవమానాలు.. ఆరు నిరసనలు అన్న తీరుగా సాగింది...

జాతీయ ఆరోగ్య మిషన్ నిధుల్ని దారిమళ్లించి, జనం ఆరోగ్యం రక్షించానని చెప్పడం జగన్ కే చెల్లింది...

108- 104 ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా రోడ్లెక్కించడమేనా జగన్ వైద్యరంగంలో చేసిన అభివృద్ధి?

అధికారంతో పాటు మెడికల్ కాలేజీలనే బంగారు బాతుల్ని కోల్పోయానన్న బాధతోనే ప్రభుత్వంపై జగన్ విమర్శలు

**చిలకలూరిపేట అక్టోబర్ 09 ( అఖండ భూమి న్యూస్ ):** " జగన్ నర్సీపట్నం పర్యటన మూడు అవమానాలు.. ఆరు నిరసనలు అన్న తీరుగా సాగింది. ఐదేళ్లు సాగించిన నిరంకుశ పాలన ప్రభావం జీవితాంతం తనను వదలవనే నిజాన్ని జగన్ ఇప్పటికైనా గ్రహించాలి. ప్రజాదరణ లేని పర్యటనలు.. ఉబుసుపోని రాజకీయాలతో అనుకూల మీడియాకు అదనపు పని.. ప్రజల్లో జగన్ కు హేళనలే మిగులుతాయని నర్సీపట్నం పర్యటనతో రుజువైంది. గో బ్యాక్ జగన్ నినాదాలు, దళితసోదరుల నిరసనలతో ఏం మాట్లాడాలో తెలియని స్థితిలో వైద్య కళాశాలలపై జగన్ చెప్పిన అబద్ధాలే మళ్లీ చెప్పారు. టీడీపీ నేతలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా తాను అనుకున్నదే నిజమని భావించడం జగన్ కు మాత్రమే తెలిసిన అజ్ఞానవిద్య.

**నిధుల్ని దారిమళ్లించి.. జనం ఆరోగ్యం కాపాడానని**



**చెప్పడం జగన్ కే చెల్లింది.**

నెట్ వర్క్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ బకాయిలు ఎగ్గొట్టిన జగన్ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించానని చెప్పడం సిగ్గుచేటు. మెరుగైన వైద్యసేవలతో జగన్ నిజంగా పేదల్ని ఉద్ధరించి ఉంటే గతంలో చంద్రబాబు ప్రవేశపెట్టిన 33 వైద్యపథకాలను ఎందుకు రద్దుచేశాడో సమాధానం చెప్పాలి. జగన్ చర్యలతో రాష్ట్రంలో పేద, మధ్యతరగతి వర్గాల సగటు వైద్య ఖర్చు పెరగడం నిజం కాదా? ప్రభుత్వ ఆసుపత్రులు నరక కూపాల్లా మారి, కనీసం సిరంజిలు..సూదులు కూడా లేక రోగులు అవస్థలు పడలేదా? జాతీయ ఆరోగ్య మిషన్ నిధుల్ని దారిమళ్లించి.. జనం ఆరోగ్యాన్ని కాపాడానని చెప్పడం జగన్ మార్క్ అబద్ధం. 108- 104 ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా రోడ్లెక్కించడమేనా జగన్ వైద్యరంగంలో చేసిన అభివృద్ధి?

**శంఖుస్థాపనలు చేస్తే కాలేజీలు పూర్తవుతాయనుకోవడం జగన్ అవివేకం.. అజ్ఞానం.**

అధికారంతో పాటు మెడికల్ కాలేజీలనే బంగారు బాతుల్ని కోల్పోయానన్న అక్కసుతోనే జగన్ ప్రభుత్వంపై బురద జల్లుతున్నాడు. చంద్రబాబును ప్రశ్నించే ముందు కాలేజీలకు కేంద్రమిచ్చిన సొమ్మును ఏం చేశాడో జగన్ చెప్పాలి. వ్యక్తిగత విలాసాలకు వందలకోట్ల ప్రజాధనం దుబారా చేసినప్పుడు జగన్ కు మెడికల్ కాలేజీలు కట్టాలనిపించలేదా? భూములిచ్చి శంఖుస్థాపనలు చేస్తే కాలేజీలు పూర్తవుతాయనుకోవడం జగన్ అవివేకం.. అజ్ఞానమే. ప్రజల ఖర్మకాలి జగన్ మళ్లీ గెలిచుంటే వైద్య కళాశాలల స్థానంలో భారీ ప్యాలెస్ లు..వైసీపీనేతల రిసార్ట్ లు.. పేకాట క్లబ్ లు రియల్ ఎస్టేట్ వెంచర్లు ఉండేవి. కట్టుకథలు.. గల్లీ రాజకీయాలతో ప్రజల్ని మభ్యపెట్టి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలనుకున్న జగన్ పాచికలు పారలేదు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# హెచ్ఐవి పై విద్యార్థులకు అవగాహన సదస్సు








**అనకాపల్లి జిల్లా, చీడికాడ, అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలతో జిల్లా ఎయిడ్స్ నిర్మూలన సంస్థ ఎస్వీడీఎస్ సిసి అనకాపల్లి వారి ఆధ్వర్యంలో విద్యార్థులు కు హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చీడికాడ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల తో పాటు వరాహపురం, మంచాల, కోనాం, సిరిజాం,గదబోరు మొదలగు గ్రామాలలో మండల విద్యాశాఖ అధికారి బొంజుబాబు అలాగే పాఠశాల సిబ్బంది సమక్షంలో విద్యార్థులకు హెచ్ఐవి పై మొబైల్ వాన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ మహాలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులు హెచ్ఐవి ఏ విధంగా సోకుతుందని హెచ్ఐవి సోకితే జరిగే పరిణామాలలో వివరించడం జరిగింది ముఖ్యంగా హెచ్ఐవి నాలుగు రకాలుగా వ్యాప్తి చెందుతుందని ఒకటి తల్లి నుండి బిడ్డకు అలాగే కలుషిత రక్తమార్పిడి కలుషిత ఇంజక్షన్ సిరంజీ ల ద్వారా రక్షణ లేని లైంగిక కార్యకలాపల ద్వారా సోకుతుందని తెలిపారు అంతేకాకుండా హెచ్ఐవి గురించి విద్యార్థులు క్షుణ్ణంగా తెలుసుకొని మీ యొక్క తల్లిదండ్రులకు కూడా అవగాహన తెలియజేయాలని అన్నారు అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ...విద్యార్థులు పాఠశాలలో క్రమశిక్షణతో మెలిగి ఆరోగ్యం పట్ల అవగాహన ఏర్పరచుకొని హెచ్ఐవి గురించి కూడా తెలుసుకొని హెచ్ఐవి వైరస్ కు దూరంగా ఉండాలని వీటిపై సంపూర్ణంగా అవగాహన తెలుసుకొని జీవించాలన్నదే ప్రభుత్వం తెలియజేస్తుందని ఆయన అన్నారు అనంతరం వరాహపురం ,మంచాల, కోనాం, సిరి జా%శీ%, గదబోరు మొదలగు గ్రామాలలో కూడా హెచ్ఐవి పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిబ్బంది తో పాటు కోణం గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది,విద్యార్థులతో పాటు వివిధ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అనధికార స్టోన్ క్రషర్ సీజ్..







**ఆలమూరు, అక్టోబర్ 9( అఖండ భూమి న్యూస్):** మండలంలోని జొన్నాడ గ్రామంలో గోదావరి సమీపంలో ఉన్నటువంటి ఎటువంటి పర్మిషన్లు లేకుండా అనధికారకంగా కొనసాగుతున్న స్టోన్ క్రషర్ ను పంచాయతీ సిబ్బంది గురువారం సీజ్ చేశారు. గత కొంతకాలంగా విజయలక్ష్మి కన్స్ట్రక్షన్ పేరుతో కొనసాగుతున్న స్టోన్ క్రషర్ వల్ల సమీపంలోని రైతులు దాని నుండి వచ్చే దుమ్ము,ధూళి వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్,ఆర్డిఓ పి శ్రీకర్ కు ఫిర్యాదులు అందజేశారు. వారి ఆదేశాల మేరకు గత నెల 29వ తేదీన అనధికారకంగా కొనసాగుతున్న యంత్రాలను తక్షణమే నిలుపుదల చేయాలని పంచాయతీ సిబ్బంది ప్లాంట్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు.అయినప్పటికీ స్టోన్ క్రషర్ కొనసాగడంతో గురువారం ఎంపీడీవో ఏ రాజు సూచనలు మేరకు ఏవో మెహర్ ప్రకాష్ తమ సిబ్బందితో కలిసి పోలీసులు సమక్షంలో క్రషర్ యూనిట్ను సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ అనధికారకంగా కొనసాగుతున్న స్టోన్ క్రషర్ కు స్థానిక పంచాయతీ నుండి ఎటువంటి పర్మిషన్లు లేని కారణంగా సీజ్ చేయడం జరిగిందని, కావున ప్లాంట్ నిర్వహణ నిమిత్తం గ్రామపంచాయతీ నుండి తగు అనుమతులు పొందేఅంతవరకు ఈ క్రషర్ మూసి వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ పంచాయతీ కార్యదర్శి చిక్కాల వీరమాత, మండల పరిషత్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# బీసీలకు తీరని అన్యాయం చేసింది బిజెపి

ప్రభుత్వ విప్ బీర్ల ఆరోపణ....



**ఆలేరు అక్టోబర్ 9. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల అవకాశం కల్పిస్తూ తీసుకువచ్చిన జీవో నెంబర్ 9 ని అమలు కానివ్వకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, గవర్నర్, రాష్ట్రపతి ల ద్వారా అడ్డుకుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆరోపించారు. గురువారం నాడు ఆయన అఖండభూమి న్యూస్ ప్రతినిధి మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు బిజెపి సిద్ధంగా లేదని అన్నారు. రాష్ట్రంలోని బిజెపి నాయకులకు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. లేకుంటే బీసీల ఆగ్రహానికి బిజెపి నాయకులు బలికాక తప్పదని హెచ్చరించారు....

# 2014 కటౌట్ డేట్ తొలగించి బీడీ కార్మికులందరికీ కొత్త బీడీ పెన్షన్లు రూ :4016/బిమంజూరు చేయాలి చేయాలి

ఆల్రెడీ బీడీ పింఛన్లు రూ:2016 వస్తున్న కార్మికులకు అందరికీ ప్రభుత్వ హామీ ప్రకారం రూ :4016 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి..

ప్యాకింగ్ స్టాఫ్ చాటన్ టేకేదారులకు కూడా అర్హులైన వాళ్లందరికీ బీడీ పెన్షన్లు ఇవ్వాలి...

సీతక్క ఈనెల 11న ఉమ్మడి జిల్లా పర్యటన సందర్భంలో ఖచ్చితమైన ప్రకటన చేయాలి బీడీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కందుకూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ. బీడీ కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి జీవనభృతి 2016 ను 2014 సంవత్సరం వరకు కట్ ఆఫ్ తేదీని ఉపసంహరించుకొని బీడీ కార్మికులందరికీ ఇవ్వాలని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ ప్రచారంలో ఇచ్చినటువంటి హామీని ?4016 జీవనభృతిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈనెల 11వ తేదీన మంత్రి సీతక్క గారు ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలో పర్యటనలో భాగంగా ఈ 4016 జీవనభృతిని తక్షణమే అమలు చేస్తామని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులను ఏకం చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళనలను నిరసనలు ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కర్రోల సత్యం ,జిల్లా కమిటీ సభ్యులు కన్న ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం పీ హెచ్ లో అందుబాటులో లేని డాక్టర్లు...?

వైద్యం చేయించుకుందామన్న హాస్పటల్లో వారి సిబ్బంది కూడా లేరు.

అందుబాటులో స్లీపర్స్ మాత్రమే



**అల్లూరి జిల్లా అనంతగిరి మండలం అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం గుమ్మకోట పంచాయతీ పరిధిలో భీమవరం గ్రామంలో ఉన్న హాస్పటల్లో వైద్యం చేయించుకుందమన్నా ఇక్కడ వైద్యాధికారులు గాని వారి సిబ్బంది గానీ వారానికి ఒక్కరోజు మాత్రమే అది కూడా మంగళవారం కావడం విశేషం ఎందుకంటే మంగళవారం రోజున అక్కడ వారపు సంత జరుగుతుండడంతో ఆరోజు కూడా కొంతమంది మాత్రమే విధులకు వస్తారని గ్రామపంచాయతీ ప్రజలు బుధవారం నాడు అఖండ భూమి దినపత్రిక ద్వారా వారి ఆవేదన తెలిపారు, ఉదాహరణకు వైద్యం అందని గ్రామాల పేర్లు శంకుపర్తి, గాలిపాడు, బూర్జవలస, మెట్టవలస, గ్రామ ప్రజలు గత వారంలో వైద్యం కోసం భీమవరం హాస్పిటలలో వైద్యం చేయించుకుందామని వచ్చినప్పుడు అక్కడ డాక్టర్లుగానే వారి సిబ్బంది గానే లేకపోవడంతో వైద్యం చేయించుకుందామన్న వైద్యరాలు జన్ని శిల్ప,వయసు 38 ఆ స్వస్థతకు గురైన ఉన్నప్పటికీ ప్రవేట్ హాస్పిటలకు సుమారు 25 కిలోమీటర్ లో ఉన్న శృంగవరపుకోట ప్రయాణించి వైద్యం చేయించుకుంది. కాబట్టి గుమ్మకోట పంచాయితీ భీమవరం పీహెచ్ లో విధులు దుమ్మా కొడుతున్న డాక్టర్లపై టాప్ నర్స్ లు, హెల్త్ అసిస్టెంట్ ఏఎన్ఎం లు పై సంబంధిత జిల్లా ఉన్నత అధికారులు చొర్వ తీసుకొని శాఖ పరమైన చర్యలు తీసుకొని ఇటువంటి దుమ్మ కొడుతున్న హాస్పటల్ సిబ్బందిని పునరావాతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ ప్రజలు జిల్లా ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రాథమిక విద్య ప్రమాణాల మేరగుకై "తరల్."శిక్షణ

అనంతగిరి మండల స్పెషల్ ఆఫీసర్ స్వామి నాయుడు.




**అనంతగిరి,అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలంలోని శివలింగపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఆవరణలో జరుగుతున్న తరల్ శిక్షణ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసి,మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ స్వామి నాయుడు ఆకస్మిక పర్యవేక్షణ చేశారు.తరల్ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ స్వామి నాయుడు మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం అల్లూరి కలెక్టర్ దినేష్ కుమార్ ఆలోచనలతో గిరిజన విద్యార్థుల విద్యాసామర్థ్యాలను మెరుగుపరిచే ఉద్దేశంతో రాష్ట్రంలో ఎక్కడే లేనివిధంగా అల్లూరి జిల్లాలో మూడు నుంచి పదవ తరగతి విద్యార్థులకు కనీస సామర్థ్యాలు చొప్పించే విధంగా బోధించడానికి ఉపయుక్తంగా ఉండే విధంగా రూపొందించడం జరిగింది.పాఠశాలల్లో సామర్థ్యాల ఆధారిత భోదన చేయాలని తెలియజేశారు. అదేవిధంగా జ్ఞానాధార, ఎఫ్ఎల్ఎన్,తరల్ పటిష్టంగా అమలుపరచాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 బి బి నాగేశ్వరరావు, ఎమ్మార్సీ సిబ్బంది అచ్చిబాబు, పడాల్, రఘు, సీఆర్పీలు సునీత, రవి, గణేష్, రిసోర్స్ పర్సన్స్ కొర్ర ధారకొండ ఎల్ బి మంజునాద్, శివ చిరంజీవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మా గూడెం సమస్యలు పరిష్కరించండి

నిర్లక్ష్యంతో ఉన్న విద్యుత్ అధికారులు.

ఏమి పట్టని పాలకులు, అధికారులు.





**అనంతగిరి, అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఆదివాసి గిరిజన ప్రాంతాలలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారు. గ్రామాలలో ఎడతెరిపిలన్ని వర్షాలకు విద్యుత్ స్తంభాలు ఒరిగి పంట పొలాలు నేలమట్టమైన సంబంధిత అధికారులు స్పందించకపోవడం గమనార్హం. అనంతగిరి మండలంలోని టోకూరు పంచాయతీ పరిధిలోని బోడగుడా గ్రామంలో 38గిరిజన కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. గ్రామంలోని ఈ మధ్య కురిసిన భారీ వర్షాల దాటికి విద్యుత్ స్తంభం నెలకు ఒరిగి ఎవరి మీద పడుతుందో ఏ క్షణంలో ఏ ప్రమాదం సంభవిస్తుందో తెలియక గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. కాలం చెల్లిన విద్యుత్ స్తంభాలు కావడంతో కొత్త విద్యుత్ స్తంభాల కోసం అనంతగిరి మండల కేంద్రంలో గల విద్యుత్ కార్యాలయంలో ఎన్నిసార్లు వినతి పత్రం సమర్పించిన పట్టించుకోవటం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేసారు.తీవ్ర వర్షాల దృశ్య వర్షపునీర్లు ఇంటి లోపలికి ప్రవేశస్తుంది.కనీసం డ్రైనేజీ కూడా లేకుండా జీవనం సాగిస్తున్నారు. సంబంధిత పాలకులు,అధికారులు స్పందించి తమ గ్రామం సమస్యల పట్ల దృష్టిచారించాలని గ్రామస్తులు వాపోతున్నారు.లేనిపక్షంలో మండల కేంద్రంలో ఆందోళన చేపడుతామని తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు, గ్రామస్తులు హెచ్చరించారు.

# దీపావళి టపాసులు అమ్మకం దారులు

నిబంధనలు పాటించాల్సిందే...!

రూరల్ సీఐ సుబ్బా నాయుడు



**చిలకలూరిపేట అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** చిలకలూరిపేట రూరల్ మండల పరిధిలోని క్రాకర్ షాపులను గురువారం నాడు చిలకలూరిపేట రూరల్ సిఐ బి.సుబ్బానాయుడు,ఎస్సై జి.అనిల్ కుమార్ లు, కలిసి తనిఖీలుచేశారు. ఈ సందర్భంగా రూరల్ స్టేషన్ పరిధిలో ఉన్న క్రాకర్స్ షాపుల యొక్క లైసెన్సులు, అనుమతులను పరిశీలించారు. అధికారులు షాపు నిర్వాహకులతో మాట్లాడుతూ,దీపావళి సందర్భంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారం షాపుల పని వేళలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## తెలుగు విశ్వవిద్యాలయానికి కనీసం విసి, రిజిస్ట్రార్‌ను నియమించి అడ్మిషన్లు కూడా ప్రారంభించలేదని ప్రభుత్వంపై

ధ్వజమెత్తిన డాక్టర్ టీ. కే.విశ్వేశ్వర్ రెడ్డి..




**రాజమహేంద్రవరం అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి నగరపాలకసంస్థకు మేయర్, కార్పొరేటర్లు ఎలాగు లేరని, గత కొన్ని నెలలుగా కమీషనర్‌ను కూడా నియమించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ఉన్నారా లేరా. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. %---%ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో టీకే మాట్లాడుతూ తల్లీ, తండ్రి లేని అనాధ పిల్లగా కార్పొరేషన్‌ను తయారు చేసారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 2027 జూన్‌లో గోదావరి పుష్కరాలు జరుగుతాయని, 1500 కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేసేస్తామని చెప్పిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రివర్ ఫ్రంట్ పేరుతో ఏదో చేద్దామని ఉత్సాహం చూపించారని ఆ తరువాత ఆయన కూడా మిన్నకుండిపోయారని విమర్శించారు. తెలుగు విశ్వవిద్యాలయానికి కనీసం విసి, రిజిస్ట్రార్‌ను నియమించి అడ్మిషన్లు కూడా ప్రారంభించలేదని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ఇలా ఉంటే పుష్కరాలు జరిగినట్టేనని వ్యాఖ్యానించారు. అసలు ఎంపీ పురంధరేశ్వరిని ఎందుకు గెలిపించారో ప్రజలకే అర్థం కాని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయన్నారు.

# దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి

అంబేద్కర్ ని అవమానించిన వారికి ఉరిశిక్ష విధించాలి




**రాజమహేంద్రవరం అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** గత గురువారం రాత్రి చిత్తూరు జిల్లా ఎదుర్కొప్ప మండలం కేవలం పేట గ్రామంలో వైయస్సార్ సిపి కి చెందిన దుండగులు భారత రాజ్యాంగ నిర్మాత వి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి కాల్చివేసిన సంఘటన జరిగింది దానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేస్తున్నారు అంబేద్కర్ కు జరిగిన అవమానాన్ని పాలాభిషేకం చేసి పూలమాలతో ఆయన్ని సత్కరించాలని పిలుపు వచ్చిన భాగంగా ఈరోజు తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో నిర్వహించడం జరిగింది.దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు కూడా దళితులని అవమానించడం కేసులు పెడుతూ హత్యలు హత్యాచారాలు కూడా చేస్తుండడం కూడా జగన్మోహన్ రెడ్డి చేశాడు నా ఎస్సీలు నా ఎస్టీలు అన్న జగన్ మోహన్ రెడ్డి పూర్తిగా కూడా దళిత వ్యతిరేకి దళిత ద్రోహి డాక్టర్ సుధాకర్ ని చంపిన దళిత బిడ్డని సుబ్రహ్మణ్యం ఎమ్మెల్సీ డెలివరీ చేసిన సంఘటన గాని రాష్ట్రవ్యాప్తంగా కూడా దళితులపై దాడులు గత 14 19 కాలంలో చంద్రబాబు నాయుడు దళితులకు ఇచ్చినటువంటి 27 రకాల స్కీములు కూడా రద్దు చేసిన జగన్మోహన్ రెడ్డి దళితులకు వ్యతిరేకం జగన్మోహన్ రెడ్డి ఈరోజు అంబేద్కర్కి జరిగిన అవమానం దళిత జాతికే అవమాన పరిచినట్టు మేము భావిస్తున్నాం విగ్రహం కూల్చిన వారి మీద దేశద్రోహం కేసు పెట్టాలి అరెస్టు చేయాలి గడిచిన ఐదు సంవత్సరాలలో అంబేద్కర్ రాజ్యాంగం కాక పులివెందుల రాజ్యాంగం అమలు చేస్తూ ప్రజలకు ద్రోహం చేశాడు జగన్మోహన్ రెడ్డి అంబేద్కర్ అవమానపరిచిన వారిని ఉరిశిక్ష వేయాలని రాజమండ్రి నుండి కోరుతున్నాను ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు నవీన్ టిడిపి కూటమి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఉదయ్ రవీంద్ర హాస్పిటలో సూపర్ జీఎస్టీ సేవింగ్స్ పై అవగాహన



**యర్రగొండపాలెం అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెంలోని గురువారం రోజు ఉదయ్ రవీంద్ర హాస్పిటల్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై హాస్పిటాలిటీ రంగంలో ప్రభుత్వం తగ్గించిన జీఎస్టి గురించి డాక్టర్స్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేసారు. కార్యక్రమంలో డాక్టర్. రవీంద్ర నారాయణ రెడ్డి .రాము రాహుల్ రెడ్డి . వినయ్ అభిలాష్ చౌదరి సందీప్ హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి, ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్...

**యాదగిరిగుట్ట అక్టోబర్ 9. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జడ్పిటిసి, ఎంపీటీసీ సభ్యుల నామినేషన్ల ప్రక్రియను గురువారం నాడు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. అక్టోబర్ 9 నుండి 11 వరకు జిల్లాలో 10 జడ్పిటిసి, 84 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ప్రతి కేంద్రంలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. నామినేషన్లు వేసే అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే హెల్ప్ డెస్క్ సెంటర్లలో సమాచారం అడిగి తెలుసుకోవచ్చు అని సూచించారు....

## మానవతారాయ్ కి డాక్టరేట్ ప్రకటించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం....



**హైదరాబాద్ అక్టోబర్ 9. (అఖండభూమి న్యూస్):** ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ గవర్నర్, హైదరాబాద్ రాష్ట్ర మొట్టమొదటి, చిట్ట చివరి ముఖ్యమంత్రి డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు జీవితం, సాహిత్యం అనే అంశంపై తెలుగు శాఖకు సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం గురువారం మధ్యాహ్నం మానవతారాయ్ కి డాక్టరేట్ ప్రకటించింది. ప్రస్తుతం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులాధిపతి ఆచార్య నిత్యానందరావు ఈ పరిశోధనకు మార్గదర్శకం వహించారు. ఖమ్మం జిల్లాలోని కల్లూరు కి చెందిన మానవతారాయ్ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఓయూ న్యాయ కళాశాలలో ఎల్.ఎల్.బి పూర్తిచేసిన ఆయన హైకోర్టు న్యాయవాదుల సంఘం లో శాశ్వత సభ్యునిగా కొనసాగుతున్నారు. విద్యార్థి, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ గా నిరుద్యోగుల తరపున అనేక పోరాటాలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో మానవతారాయ్ రెండుసార్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. పదేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా పనిచేసి, కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం కీలకంగా పనిచేస్తున్న ఆయనకు డాక్టరేట్ రావడం పట్ల పలువురు అధ్యాపకులు, ఆచార్యులు, న్యాయవాదులు, విద్యార్థి, నిరుద్యోగులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు....

# అఖండ భూమి కదనంతో స్పందించిన ఆర్టీసీ ఆర్ఎం



అఖండ భూమి చర్యతో తీరిన ప్రజల సమస్య


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

అఖండ భూమి

ఎడిటర్: యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

epaper.akhandabhoominews.com

09 Aug 2025 - Page 7

పుల్లలచెరువు నుంచి హైదరా బాద్ కి బస్సు నడపాలి

పుల్లలచెరువు నుంచి ఎర్రగొండపాలెం కి 8 గంటలకు ఒక బస్సు నడపాలి

**పుల్లలచెరువు ఆగస్టు 08 (అఖండ భూమి న్యూస్):** మండలకేంద్రమైన పుల్లలచెరువు నుండి హైదరాబాద్ కు ఆర్టీసీ బస్సు నడపాలని మండల ప్రజలు కోరుతున్నారు. చదుకొనే విద్యార్థులు, వివిధ రంగాలలో పనిచేసే ఉద్యోగులు,వివిధ పనులు,అవసరాల నిమిత్తం ఈ ప్రాంతం నుండి హైదరాబాద్ కు వెళ్తుంటారు. పుల్లల చెరువు నుండి హైదరాబాద్ కు బస్సు లేకపోవటం తో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. హైదరాబాద్ వెళ్లాలంటే ఎర్రగొండపాలెం ... వినుకొండ నుండి ప్రయాణం చేయాల్సివస్తుంది.దీంతో ...

**పుల్లలచెరువు అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** అఖండ భూమి సంచలన దినపత్రికలో సెప్టెంబర్ 8న పుల్లలచెరువు నుంచి హైదరాబాద్ కి బస్సు నడపాలని శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఆర్టీసీ ఆర్ ఎం ఉన్నతాధికారులు వెంటనే స్పందించారు. ఆ కథనంలో ప్రస్తావించిన సమస్యను పరిష్కరించి పుల్లల చెరువు నుంచి హైదరాబాద్ కి రాత్రి 11 గంటలకి బస్ నడపడం జరుగుతుంది. త్వరలోనే హైదరాబాదు నుంచి పుల్లలచెరువు కి బస్ సౌకర్యం కూడా ఉంటదని ఆర్టీసీ ఆర్ ఎం తెలియజేశారు.దీంతో పుల్లలచెరువు ప్రజలు ఏ ఇబ్బంది లేకుండా సంతోషాలతో ఆన్లైన్ లోనే టికెట్లు బుక్ చేసుకొని ప్రయాణం చేయడం జరుగుతుంది. గ్రామస్తులు స్పందనకు సంతోషంతో వ్యక్తం చేస్తూ ఎన్నో ఎలాగా సౌకర్యం లేని బస్ సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన అఖండ భూమి దినపత్రికకు గ్రామ ప్రజలందరూ కృతజ్ఞతలు తెలిపారు.

# న్యాయమూర్తుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలి








**అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ' ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడి అంటే పవిత్ర న్యాయ వ్యవస్థపై దాడి చేయడమే ' అంబేద్కర్ విగ్రహాన్ని తగలబెట్టడమంటే రాజ్యాంగాన్ని కాల్చడమే ' అంబేర్కర్ మెమోరియల్ గౌరవాధ్యక్షుడు బద్దే జార్జి ఆంటోని ఆందోళన రాజమహేంద్రవరం: అఖండ భూమిబీ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడి బరగడం పట్ల డార్టర్ బి.ఆర్. అంబేద్కర్ మెమోరియల్ ఫ్రెండ్స్ సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. గవాయిపై ఒక న్యాయవాది రోడ్డు హాలులోనే దాడికి యత్నించడాన్ని అసోసియేషన్ నాయ కులు తీవ్రంగా ఖండించారు. స్థానిక ప్రెస్ క్లబ్లో గురు వారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసి యేషన్ గౌరవాధ్యక్షుడు బి. జార్జి అంటోని మాట్లాడుతూ న్యాయ వ్యవస్థవల్లే దేశంలో ఇంకా ప్రజాస్వామ్యం బతికి ఉందని, సుప్రింకోర్టు ప్రధాన న్యాయమూర్తి న్యాయ దేవతకు మొదటి బిడ్డ అని న్యాయ వ్యవస్థ అంతా ఆమె న్యాయవ్యవస్థపై దాడి చేయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీజేఐ గవాయి ఒక కులాన్నిగాని మతాన్ని రాని విమర్శించలేదని సోదరభావంతో అ న్యాయవాదికి సలహా ఇచ్చారని బద్దే జార్జి అంటోని పేర్కొన్నారు. సలహాను సానుకూల దృక్పథంతో స్వీకరించకుండా కోర్టులోనే ఏకంగా సీజేఐపై వాడి వేయడం ప్రజాస్వామ్యవాదులను అందోళనకు గురి దీస్తోందని అన్నారు. అందుకే తక్షణం న్యాయమూర్తుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలని జార్జి ఆంలోని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెంది ఉన్నత స్థానంలోఉన్న వారిని ఉద్యోగుల కులాలను ఎత్తి చూపరాదని ఆయన హితవు పలికారు, అలాంటి చేశారు. గవాయి కుటుంబ ఎంకో ఉన్నత ఆదర్శాలు, అభ్యదయ భావాలు కలిగిన కుటుంబమని, గవాయి తండ్రి ఎంపీగా, గవర్నర్గా చేశారని జార్జి జంటోని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఇటీవల చిత్తూరులో అంబేద్కర్ విగ్రహాన్ని ఉద్దేశపూర్వరంగా తగలబెట్టడాన్ని కూడా ఆయన తీవ్రంగా ఖండించారు. అంబేద్కర్ విగ్రహాన్ని తగలబెట్టడమంటే ఆయన వేతిలోని రాజ్యాంగాన్ని కాల్చటమేనని ఇలాంటి దుశ్చర్యలకు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని బద్దే జార్జి అంటోని కోరారు. విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు నర్కా సోమేశ్వరరావు, గౌరవాధ్యక్షులు ఎ. ప్రసాద కుమార్, సి. హెచ్. లూథర్ ఫ్రెరీర్, ఉపాధ్యక్షుడు రుసుమ సాయిబాబా, కో ఆర్డినేటర్ కొంకి రమేష్, సలహా దారులు వి.దేవిడ్ రాజు, కె. శేషగిరిరావు, కార్యవర్గ సభ్యులు సి.హెచ్. సరస్వతిరావు, డి.ఆర్.కె. బాబు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గంజాయిని పట్టుకున్న పోలీసులు....



**తుర్కపల్లి అక్టోబర్ 9. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలంలోని బిలియా నాయక్ తండాకు చెందిన ఇద్దరు వ్యక్తులు టాటా ఎస్ వాహనంలో అక్రమంగా గంజాయిని కలిగి ఉన్నారని విశ్వాసనీయ సమాచారం మేరకు తుర్కపల్లి ఎస్సై తుర్కోద్దీన్ తన సిబ్బందితో కలిసి, మండలంలోని ములకలపల్లి గ్రామ శివారులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద టాటా ఏస్ టీఎస్ 08, యు బి, 6841ని తనిఖీ చేయగా బ్రౌన్ టేప్ చేసిన రెండు కవర్లలో సుమారు 1,460 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు చెప్పారు....

## మద్యం దుకాణాల దరఖాస్తులకు స్పందన కరువు....




**ఆలేరు అక్టోబర్ 9. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాల దరఖాస్తు విషయంలో ఎక్సైజ్ శాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది. రాష్ట్రంలోని 2,620 రిటైర్డ్ మద్యం దుకాణాలకు రెండు వారాల్లో 2000 దరఖాస్తులు వచ్చాయని తెలిపింది. 2023లో మొత్తం 98,900 దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి 2,600 కోట్లు సమకూరినట్లు గుర్తు చేశారు. ఈ ఏడాది దరఖాస్తులు మూడు లక్షల పెంచడం, అక్టోబర్ 12 వరకు మంచి రోజులు లేకపోవడమే స్పందనకు కరువు అని అధికారులు భావిస్తున్నారు....

# గుర్తు తెలియని శవం లభ్యం



**బెల్లంపల్లి అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా పెద్దనపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ అయిన క్రాంతి కుమార్ గురువారం ఇచ్చిన దరఖాస్తు "పెద్దన పెల్లి నాయకపు కూడా గ్రామ శివారులో గల సుద్ధ వాగు ఒడ్డుకు ఒక గుర్తు తెలియని మగ మనిషి మృతదేహం కుళ్ళిపోయిన స్థితిలో ఉందని,అట్టి చనిపోయిన వ్యక్తి వయసు సుమారు 40 సంవత్సరాలు ఉండునని,పొడవు సుమారు ఐదు ఫీట్ల ఆరు ఇంచులు ఉండనని,శరీరం పైన నీలం రంగుతో కూడిన డబ్బాలు కలిగిన ఫుల్ హ్యాండ్ షర్ట్ కలదు అని,మృతుడి కుడి చేతికి కడియాలు ఉన్నవి అని,తగు చర్య కొరకు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది. పైన తెలిపిన ఆనవాళ్లను బట్టి,మృతుడు సుమారు 5 రోజుల క్రితం నీళ్ళల్లో పడిపోయి చనిపోయి ఉండవచ్చు,కాసిపేట బెల్లంపల్లి మండలాల గ్రామాలకు చెందిన వ్యక్తులు ఎవరు అయినా కనబడక పోయినట్లయితే,చూసి నిర్ధారణ చేసుకోవాలి అనుకున్న వారు ఈ క్రింద తెలిపిన ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు కాసిపేట ఎస్ ఐ తెలిపారు... **Cell;** 8712656571

## ఫోన్ పే కు వచ్చిన డబ్బులు తిరిగి పంపిన నూతుల సత్తమ్మ

-అనుకోకుండా సత్తమ్మ ఫోన్ కు 66,000 రావడంతో..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, హైదరాబాద్ భేల్, అశోక్ నగర్ కు చెందిన గిరి విజయలక్ష్మి తనకు 66,000 రూపాయలు ఫోన్ పే చేయమని తన స్నేహితులకు తన సెల్ ఫోన్ నెంబర్ కు బదులుగా మరో సెల్ ఫోన్ నెంబర్ పంపించడంతో వారు ఆ నెంబర్ కు 66,000 రూపాయలను ఫోన్ పే ద్వారా పంపించారు. తరువాత తను పంపిన ఫోన్ నెంబర్ ను చూసుకోగా తను పంపిన సెల్ నెంబర్ ఆర్మూర్ కు చెందిన నూతుల సత్తమ్మదని తెలుసుకొని ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర రెడ్డి ని కలవగా సత్తమ్మను పిలిచి విచారించగా సత్తమ్మ తనకు ఫోన్ పే లో పొరపాటున 66,000 వచ్చాయని చెప్పి వెంటనే గిరి విజయలక్ష్మి కి ఫోన్ పే ద్వారా 66,000 తిరిగి పంపినందుకు ఏసిపి, ఇన్స్పెక్టర్ లు నూతుల సత్తమ్మకు అభినందించారు.

# ఆచూకీ తెలిస్తే చెప్పండి

-8712659858 ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, స్నేహితుల ఇంటికి వెళుతున్నానని చెప్పి గత నెల 11న, ఉదయం 11 గంటలకు సిమెంట్ కలర్ పంజాబీ డ్రెస్, వైట్ కలర్ లెగ్గిన్ ప్యాంటు వేసుకొని ఇంటి నుండి వెళ్లిన మహిళ బొమ్మన జలజ తండ్రి పేరు జలంధర్ (25), ఎత్తు 5.6 మామిడిపల్లి నుండి వెళ్లి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు బంధువులు, స్నేహితుల ఇండ్లకు వెళ్లి విచారించిన ఆచూకీ తెలియకపోవడంతో తల్లి గంగ లక్ష్మి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి ఎవరికైనా ఆచూకీ తెలిస్తే ఎస్ హెచ్ ఓ 87126559858 లేదా ఎస్సై 8712578207 నెంబర్లకు ఫోన్ చేసి తెలుపాలని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ గురువారం కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష

-శిక్ష విధించిన మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నిజామాబాద్ కు చెందిన మహమూద్ ఖాన్ మద్యం సేవించి డీసీఎం వాహనం నడుపుతూ ఆర్మూర్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా పట్టుబడడంతో అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ అతనికి ఏడు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ గురువారం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఇలాగే శిక్షలు పడతాయని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ కోరారు.

# 2024 లో కూడా ఆమెనే బోణి కొట్టబోతోందా?


2024 లో కూడా ఆమెనే బోణి కొట్టబోతోందా?

రస్తుతం ఇండియాలోనే నెంబర్ వన్ హీరోయిన్ గా దూసుకుపోతున్న దీపికా పదుకొనే ఒక్కో సినిమాకి 15 కోట్ల పైనే రెమ్యునరేషన్ తీసుకుంటోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే గురించి తెలిసిందే. ప్రస్తుతం బాలీవుడ్ లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న ఈ ముద్దుగుమ్మ త్వరలోనే ప్రభాస్ 'కల్కి' సినిమాతో టాలీవుడ్ కి హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వబోతోంది. ఇక ఈ ఏడాది బాలీవుడ్ లో రెండు భారీ హిట్స్ కూడా అందుకుంది. ప్రస్తుతం ఇండియాలోనే నెంబర్ వన్ హీరోయిన్ గా దూసుకుపోతున్న దీపికా పదుకొనే ఒక్కో సినిమాకి 15 కోట్ల పైనే రెమ్యునరేషన్ తీసుకుంటోంది. ఇండియాలో ఈ రేంజ్ రెమ్యునేషన్ తీసుకుంటున్న ఏకైక హీరోయిన్ కూడా ఈమెనే కావడం విశేషం. ఇక 2023లో దీపిక షారుక్ ఖాన్ సరసన పఠాన్, జవాన్ వంటి సినిమాల్లో నటించి బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. వీటిలో పఠాన్ 2023 జనవరి 25న విడుదలైంది. ఈ ఇయర్ బాలీవుడ్ లో ఫస్ట్ సక్సెస్ అందుకున్న సినిమా ఇదే. దాంతో 2023లో మొదటి బ్లాక్ బస్టర్ అందుకున్న హీరోయిన్ అనిపించుకుంది దీపికా పదుకొనే. - హీరో షాకింగ్ ట్రాన్సఫర్మేషన్ సర్ ప్రైజింగ్ ! అయితే 2024 లో కూడా దీపిక ఇదే రిపీట్ చేయబోతోంది. 2024 ఆరంభంలో దీపికా పదుకొనే నటించిన సినిమానే బాక్స్ ఆఫీస్ వద్ద బోణి కొట్టబోతోంది.

2024 జనవరిలో బాక్సాఫీస్ వద్ద పలు సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. వీటిలో బాలీవుడ్ నుంచి కొత్త ఏడాదిలో విడుదలవుతున్న మొదటి సినిమా 'ఫైటర్'. హృతిక్ రోషన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా రిపబ్లిక్ డే కానుకగా జనవరి 25న విడుదల కానుంది. ఈ సినిమాలో దీపిక పదుకొనే ఫిమేల్ లీడ్ గా నటిస్తోంది. - చిత్తూరు బ్యూటీ సత్తా చాటేనా? ఈ ఏడాది రిపబ్లిక్ డే కి 'పఠాన్' తో సక్సెస్ అందుకున్న దీపిక వచ్చే ఏడాది అదే రిపబ్లిక్ డే రోజున 'ఫైటర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అందులో షారుక్ ఖాన్ హీరో అయితే ఇందులో హృతిక్ రోషన్ హీరో. అయితే రెండు సినిమాల్లో డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్, హీరోయిన్ దీపికా పదుకొనే మాత్రం కామన్. కాగా ఫైటర్ మూవీ నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, సాంగ్స్ మంచి రెస్పాన్స్ అందుకుకున్నాయి. ఈ మూవీ ప్రమోషనల్ కంటెంట్ చూస్తుంటే మళ్లీ కొత్త ఏడాదిలో బాలీవుడ్ నుంచి తొలి హిట్ దీపిక పదుకొనే ఖాతాలోనే పడేట్లు కనిపిస్తోంది. ఇక ఈ సినిమాలో దీపిక ఎయిర్ ఫోర్స్ ఈ చెందిన వార్ పైలట్ గా కనిపించనుంది. సినిమాలో ఓ వైపు గ్లామర్ వలకబోస్తూనే మరోవైపు సోల్జర్ గా భారీ విన్యాసాలు చేయబోతుంది. ఫైటర్ కూడా సక్సెస్ అయితే బాలీవుడ్ లో వరుసగా రెండేళ్లు ఈ హీరోయిన్ దే హవా అని చెప్పొచ్చు.



## ఆషిఖి 3'లో 'యానిమల్'
# బ్యూటీ జాక్ పాట్



ఇంతలోనే ఇప్పుడు త్రిప్తీకి మరో అద్భుతమైన అవకాశం దక్కింది. బ్లాక్ బస్టర్ ఫ్రాంఛైజీ ఆషిఖిలో తదుపరి భాగంలో నటించే అవకాశం తనను వెతుక్కుంటూ వచ్చింది. సందీప్ వంగా 'యానిమల్' విడుదలకు ముందు త్రిప్తి డిమ్రీ ఎవరో ఎవరికీ తెలీదు. అంతగా పాపులర్ నటి కానే కాదు. భారతీయ %బు% స్పేస్‌లో తెలిసిన నటి మాత్రమే. కానీ రణబీర్ కపూర్ నటించిన యానిమల్ చిత్రం విడుదలైన తర్వాత ఈ బ్యూటీ మాస్‌లో ప్రజాదరణ పొందడమే కాకుండా కొత్త జాతీయ క్రష్‌గా మారింది. యానిమల్ లో జోయాగా త్రిప్తీ నటనకు మంచి పేరొచ్చింది. త్రిప్తీకి రక్తి కట్టించే సన్నివేశాలలో రణబీర్‌తో నటించే అవకాశం వచ్చింది. - హీరో షాకింగ్ ట్రాన్సపర్మేషన్ సర్ ప్రైజింగ్ ! ఓవర్ నైట్‌లో సీన్ అంతా మారిపోయింది. త్రిప్తి దిమ్రీ ఇప్పుడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ల జాబితాలో చేరిపోయింది. సందీప్ వంగానే తెరకెక్కించే తదుపరి చిత్రం స్పిరిట్ లో ఏకంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన అవకాశం దక్కించుకుందని కూడా టాక్ వినిపిస్తోంది. వరుసగా అగ్ర హీరోల సరసన అవకాశాలొస్తున్నాయి. టాలీవుడ్ ఇప్పటికే ఈ భామకు గ్రాండ్ వెల్ కం చెప్పేస్తోందని గుసగుస వినిపిస్తోంది. ఇంతలోనే ఇప్పుడు త్రిప్తీకి మరో అద్భుతమైన అవకాశం దక్కింది. బ్లాక్ బస్టర్ ఫ్రాంఛైజీ ఆషిఖిలో తదుపరి భాగంలో నటించే అవకాశం తనను వెతుక్కుంటూ వచ్చింది. ఆషిఖి 3లో కార్తిక్ ఆర్యన్ సరసన త్రిప్తి డిమ్రీ సంతకం చేసిందనేది తాజా సమాచారం. ఇది 2024లో మోస్ట్ అవైటెడ్ రొమాంటిక్ డ్రామా కానుంది. ఈ చిత్రానికి అనురాగ్ బసు దర్శకత్వం వహించనున్నారు. ఆషికీ ఫ్రాంచైజీ మూడవ చిత్రంలో కథానాయిక కోసం చాలా కాలం నుండి అన్వేషణ కొనసాగుతోంది. పలువురు భామలు నటిస్తారని ప్రచారం కూడా సాగింది. కానీ చివరకు త్రిప్తీ ఎంపికతో సెర్చ్ ముగిసింది. నిజంగానే ఈ సినిమా త్రిప్తీ కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోతుందని ఆషిఖి ఫ్రాంఛైజీ ఫ్యాన్స్ భావిస్తున్నారు. - చిత్తూరు బ్యూటీ సత్తా చాటేనా? ఆషిఖి మొదటి చిత్రం 1990లో విడుదలైంది. ఇందులో ఇద్దరు కొత్తవారు నటించారు. ఆ ఇద్దరూ ఓవర్ నైట్ సెన్సేషన్స్ గా మారారు. రాహుల్ రాయ్ - అను అగర్వాల్ జంటకు మంచి పేరొచ్చింది. ఈ సినిమా ఊహించని మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. రెండవ చిత్రం ఆషిఖి 2 చాలా సంవత్సరాల తర్వాత 2013లో వచ్చింది. ఇందులో ఆదిత్య రాయ్ కపూర్ -శ్రద్ధా కపూర్ జంటగా నటించారు. మోహిత్ సూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రం మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. ఇందులో నటించిన ఆదిత్య, శ్రద్ధా ఇద్దరి లైఫ్ మారిపోయింది. ముఖ్యంగా శ్రద్ధా కపూర్ కెరీర్ ఒక్క సారిగా టేకాఫ్ తీసుకుంది. అనంతరం స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. ఆషికీ 3తో ఇప్పుడు త్రిప్తీ కెరీర్ కూడా అమాంతం మారిపోనుందని అభిమానులు భావిస్తున్నారు. కార్తీక్- త్రిప్తీ మధ్య కెమిస్ట్రీని చూడటం ఆసక్తికరంగా ఉంటుందని అభిమానులు అంచనా వేస్తున్నారు. పెద్ద తెరపై చెలరేగి రొమాంటిక్ సీన్స్ లో నటించగలిగే త్రిప్తీ, లవ్ మేకింగ్ సీన్లలో జీవిస్తుందని కూడా యూత్ ఊహిస్తున్నారు. త్రిప్తీ చేరికతో ఇప్పుడు ఆషిఖి 3 కి కూడా ఊపొచ్చిందని భావిస్తున్నారు.

# సరిపోదా శనివారం.. కిక్కిచ్చే డైలాగ్స్




నేచురల్ స్టార్ నాని సరిపోదా శనివారం తాజాగా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమాకి పబ్లిక్ నుంచి పాజిటివ్ టాక్ వస్తోంది. రివ్యూలు కూడా చాలా వరకు పాజిటివ్ గానే వచ్చాయి. నాని కెరియర్ లో డిఫరెంట్ ఎలిమెంట్ తో చేసిన చిత్రం కావడంతో ఇప్పుడు సరిపోదా శనివారంపై అటెన్షన్ పెరిగింది. వీకెండ్ లో భారీ కలెక్షన్స్ ని ఈ మూవీ అందుకుంటుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు.ఇదిలా ఉంటే సరిపోదా శనివారం సినిమాలో పవర్ ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్, అంతకుమించి ఎమోషనల్ డ్రామా ప్రేక్షకులకి కనెక్ట్ అయినట్లు టాక్ వినిపిస్తోంది. అదే సమయంలో మూవీలో వివేక్ ఆత్రేయ రాసిన డైలాగ్స్ కూడా చాలా బలంగా మంచి సందర్భోచితంగా పేలాయని అంటున్నారు. ప్రతి ఒక్కరిని ఆలోచించే విధంగా సరిపోదా శనివారం సినిమాలో డైలాగ్స్ ఉన్నాయనే మాట వినిపిస్తోంది.ఈ డైలాగ్స్ గురించి సోషల్ మీడియాలో ప్రస్తుతం ఇంటరెస్టింగ్ చర్చ నడుస్తోంది. సినిమాలో కొన్ని ఇంటరెస్టింగ్ డైలాగ్స్ ని ఫ్యాన్స్ కోట్ చేసి సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. వీటిలో కొన్ని చూసుకుంటే ఇలా ఉన్నాయి.

**-కర్ణుడి యుద్ధం ఆపేసింది భూదేవి, అది ఆమె కోపం. ఇక్కడ సూర్య కోపాన్ని ఆపేసింది ఛాయాదేవి, అది ఆమె ప్రేమ.**

**-తల్లి భూదేవి కన్నా చాలా గొప్పది. ఆమె ముందు మన కోపం చాలా చిన్నది.**

**-మన ప్రేమ చూస్తే నలుగురు మన దగ్గరకి రావాలి. అది నిజమైన ప్రేమ. మన కోపం చూస్తే నలుగురికి ధైర్యం రావాలి. అది నిజమైన కోపం.**

**-మన ఇంటి దాకా కష్టం రాకూడదని దేవుడికి మొక్కాలి. కష్టం గడపదాటితే మనమే దేవుడవ్వాలి.**

**- రెండు కళ్ళతో చూసుకోవడం కాదు మూడో కన్నుతో కాపాడుకోవాలి.**

**- ఒక్కోసారి మనవాళ్ళ కోసం కర్ణుడిలా ఆయుధాలు వదిలేయాలి. అవసరం వస్తే వాళ్ళ కోసం హనుమంతుడిలా దూకి యుద్ధం చేయాలి.**

**-మన దీపావళి కోసం ఏ సత్యభామ ఏ కృష్ణుడిని తీసుకురాదు. మన ధర్మం కోసం విష్ణువు కల్కిగా వస్తాడో రాడో తెలియదు.**

**- అవతారాల కోసం ఎదురుచూడకూడదు. అటువైపు ఎవడున్న మనమే ఎదురించాలి.**

**- మనిషి నుండే దేవుడు పుట్టాడు. మనిషి కోసం మనిషే రావాలి దేవుడు రాడు. ఇలాంటి ఆలోచింపజేసే పవర్ ఫుల్ డైలాగ్స్ మూవీలో చాలా ఉన్నాయని ప్రేక్షకుల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి.**

# నోరా అలా నోరూరించొద్దు ప్లీజ్!




బాలీవుడ్ ఐటం బాంబ్ నోరా పటేహీ టెంప్టింగ్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు బాలీవుడ్ ఐటం బాంబ్ నోరా పటేహీ టెంప్టింగ్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు. స్టైలిష్ ఎంపికలతో పాటు...అంతే హాట్ గానూ సోషల్ మీడియాని వెడెక్కించడంలో చొరవ తీసుకుంటుంది. ఫ్యాషన్ ఎంపికల్లో ఎప్పటికప్పుడు ప్రత్యేకతని చాటుతుంది. తాజాగా మరోసారి స్టైల్ కా బాప్ అనిపించే ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా డిజైన్డ్ దుస్తుల్లో అమ్మడి మురిపాలు చూస్తుంటే? ఖంగు తినాల్సిందే. నోరా న్యూ లుక్ కుర్ర కారుని అలా నోరురూస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. నోరా పింక్ వన్-పీస్ డ్రెస్ పై డెనిమ్ జాకెట్‌ను ధరించి వెనుక భాగంలో క్రాక్ అని స్టిక్చింగ్ చేసి ఉంది. అమ్మడి ముక్కుకు సన్నని పుడక..చెవిపోగులు -బ్లాక్ బెల్ట్‌తో స్టైలిష్ గా ముస్తాబైంది. చేతికి ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ ప్రతీది నోరాని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ఇక అమ్మడి కిల్లర్ లుక్ అయితా ఖల్లాసే. ఆ రేంజ్ లుక్ తో కుర్రాళ్లని ఆకర్షిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. - సలార్ : వీక్ డేస్ లో బెనిఫిట్ షోలు ఏంటో? హౌస్ ఫుల్ ఏంటో? అమ్మడి ఫాలోవర్లు నోరా లుకింగ్ స్టైల్ గురించే ఆసక్తికర కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ఇక నోరా పటేహీ అత్యుత్తమ డ్యాన్స్ మూవ్‌లను గురించి చెప్పాల్సిన పనిలేదు. దిల్బార్.. ఓ సాకి సాకీ, గర్మీ - నాచ్ మేరీ రాణి వంటి హిట్ పాటలతో బాలీవుడ్ లో ఓ ట్రెండ్ సృష్టించింది. అమ్మడికి నెట్టింట అసాధారణమైన ఫాలోయిం గ్ ఉంది. 33 మిలియన్లకు పైగా ఫాలోవర్లని కలిగి ఉంది. ప్రస్తుతం నోరా ఫతేహి స్పోర్ట్స్ యాక్షన్ చిత్రం క్రాక్ లో నటిస్తోంది. ఇటీవలే ఆ సినిమా షూటింగ్ పూర్తి చేసింది. ఇందులో విద్యుత్ జమ్‌వాల్.. జాక్వెలిన్ ఫెర్నాండెజ్ - అర్జున్ రాంపాల్ నటిస్తున్నారు. ఆదిత్య దత్ దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఇంత బోల్డ్ గా మాట్లాడొద్దు శ్రీలీల...!



మహేష్ బాబు కు జోడీగా గుంటూరు కారం సినిమాలో నటించే అవకాశం సొంతం చేసుకుంది. టాలీవుడ్ ప్రేక్షకులకు కొత్త 'పెళ్లి సందడి' సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రీలీల. మొదటి సినిమా డిజాస్టర్ అయినా కూడా లక్కీగా టాలీవుడ్ లో మంచి ఆఫర్లు దక్కాయి. ధమాకా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం వల్ల శ్రీలీల ఒకే సారి డజను సినిమా ఆఫర్లను సొంతం చేసుకుంది. మహేష్ బాబు కు జోడీగా గుంటూరు కారం సినిమాలో నటించే అవకాశం సొంతం చేసుకుంది. ఆ మధ్య బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్ పడటంతో స్లో అయిన శ్రీలీల మళ్లీ స్పీడ్ పెంచింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతుంది. ప్రస్తుతం ఈమె చేతిలో నాలుగు అయిదు సినిమాలు ఉన్నాయట.కేవలం తెలుగు లో మాత్రమే కాకుండా తమిళంలో కూడా ఈ అమ్మడు సినిమాలు చేస్తుంది. కన్నడంలో ఈ అమ్మడికి పెద్ద హీరోలకు జోడీగా నటించే అవకాశాలు వస్తున్నాయని సమాచారం అందుతోంది. మొత్తానికి శ్రీలీల బిజీ బిజీగా ఉంది. తాజాగా ఈ అమ్మడు ఒక చిట్ చాట్ లో ఆసక్తికర విషయాలను వెల్లడించి అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. కెరీర్ లో ఇంతగా సక్సెస్ అవ్వడానికి కారణం ఏంటి, మీరు పాటించే ప్రణాళికలు ఏంటి అన్నట్టుగా ప్రశ్నించిన సమయంలో అలాంటివి ఏమీ లేవు అన్నది. భవిష్యత్తు గురించి పెద్ద పెద్ద ప్రణాళికలు వేసుకుంటూ, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు ని ప్లాన్ చేయడం అనేది నాకు తలకు మించిన భారం. అందుకే అలాంటి భారంను మోయకుండా ప్రస్తుతంను ఎంజాయ్ చేస్తాను. ఇప్పటికిప్పుడు ఏం చేస్తే బాగుంటుంది అనేది నేను ఆలోచిస్తాను. అందుకే వచ్చిన ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భావిస్తాను. సినిమాల పట్ల నాకు ఉన్న అభిరుచి, నా ఆసక్తులతో పాటు నా డాన్స్ నన్ను ఇక్కడి వరకు తీసుకు వచ్చాయంది. అయితే కొందరు మాత్రం ఈమె మాటలను తప్పుబడుతున్నారు. మరీ ఇంత బోల్డ్ గా మాట్లాడటం సరి కాదు. నేను చాలా కష్టపడ్డాను, చాలా వ్యూహాత్మకంగా ఇండస్ట్రీలో అడుగు పెట్టి సినిమాలు చేస్తున్నాను అన్నట్లుగా ఇతర హీరోయిన్స్ మాదిరిగా చెప్పాలంటూ శ్రీలీల ఫ్యాన్స్ కొందరు సోషల్ మీడియా ద్వారా హితవు పలికే ప్రయత్నాలు చేస్తున్నారు. మరి వారి మాటలను ఈ అమ్మడు పట్టించుకుంటుందా అనేది చూడాలి. సినిమా ఇండస్ట్రీలో వ్యూహాల కంటే అనూహ్య పరిణామాలు ఎక్కువగా ఉంటాయి. కనుక వేటికి అయినా సిద్ధం అన్నట్టుగా ఉండాలి, ప్రతి అవకాశం ను సద్వినియోగం చేసుకోవడం కోసం కష్టపడాలని కొత్త వారికి శ్రీలీల సలహాలు ఇచ్చింది. ఇటీవలే ఈ అమ్మడు రవితేజ సినిమాలో హీరోయిన్ గా నటించేందుకు ఎంపిక అయ్యింది. మరో వైపు పవన్ మూవీలో కూడా ఈ అమ్మడు నటించబోతున్న విషయం తెల్సిందే.



Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559